Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు

- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com

9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue): 35, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) ఆదివారం, 28-07-2024

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి గత ప్రభుత్వమే కారణం.

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శాసనసభలో శ్వేతపత్రం విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు
- విభజన కంటే గత ఐదేళ్ల పాలనతో రాష్ట్రానికి తీవ్ర నష్టం..
- రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి గత ప్రభుత్వమే కారణం..
- అమరావతి అభివృద్ధిని నిలిపివేయడం వల్ల రాష్ట్రానికి భారీ నష్టం..
- కేపిటల్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించడం వల్ల ఆదాయం తగ్గింది..
- ఫండ్స్ డైవర్ట్ చేశారు.. ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారు..
- జూన్ 2024 నాటికి రూ.9,74,556 కోట్ల అప్పులు.. ఇంకా పెరిగే అవకాశం..
- నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు

**రాజధాని వార్తలు, అమరావతి:** అసెంబ్లీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రసంగం చేస్తూ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభంపై ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ప్రసంగిస్తూ ఈ సంక్షోభానికి గత ప్రభుత్వ విధానాలే కారణమని ఆయన ఆరోపించారు.

2014న జరిగిన పరిణామాలు ఒక అవగాహనకు వస్తే భవిష్యత్ లో ఏం చేయాలనేది మనందరికి ఒక క్లారిటీ వస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. బైఫర్ కేషన్ జరిగినప్పుడే చాలా మనకు సమస్యలు వచ్చాయి.

**విభజన సమస్యలు :**

రాష్ట్ర విభజన సమయంలో జరిగిన అన్యాయం, రాజధాని తెలంగాణకు వెళ్లడం వల్ల వచ్చిన నష్టాన్ని వివరించారు.

- బైఫర్ కేషన్ అన్ సైంటిఫిక్ గా అన్ జస్టిస్ గా అదే మాదిరిగా ఇర్రేషనల్ స్టేట్ బైఫర్ కేషన్ జరిగింది. స్టేక్ హోల్డర్స్ ని ఎవరినీ కాన్ఫిడెన్స్ లోకి తీసుకోలేకపోయారు. ఇంకో పక్కన ఈ రాష్ట్రంలో అర్బన్ ఏరియాలు తక్కువున్నాయి. సిటీస్ లేవు. అర్బన్ లేకపోతే ఆదాయం కూడా తగ్గుతుంది.
- విభజన సమయంలో రాష్ట్రానికి వచ్చిన 46 శాతం ఆదాయంతో 58 శాతం జనాభాను పోషించాల్సి వచ్చింది.
- గత ప్రభుత్వం కేపిటల్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించడం వల్ల ఆదాయం తగ్గింది.
- అప్పుల భారం పెరిగి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తనాం వైపు పోతుంది.
- అమరావతి అభివృద్ధిని నిలిపివేయడం వల్ల రాష్ట్రానికి భారీ నష్టం వాటిల్లుతుంది.
- పోలవరం ప్రాజెక్టు పనులు ఆలస్యం కావడం, అనవసర ఖర్చులు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు.
- ప్రభుత్వం అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకుంటోందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తనాం వైపు పోతుందని హెచ్చరించారు.
- పర్ కాపిటా ఇన్ కమ్ 2014-15 కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్ లో 95 వేల 185 రూపాయలు తలసరి ఆదాయం .. విభజన జరిగిన తర్వాత ఒకసారి క్వాంటం జంప్ చూస్తే 93 వేల 903 రూపాయలకు తగ్గింది. తెలంగాణ 1 లక్షా 24 వేల 104 రూపాయలకు పెరిగింది.

రైతులకు అప్పుల భారం పెరిగింది.. వ్యవసాయ రంగం క్షీణించింది :

- 2014లో వ్యవసాయం పరంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణను కంపేర్ చేస్తే 33 శాతంతో ముందుంటే తెలంగాణ 19 శాతానికి వచ్చింది.
- ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్ 23 శాతం, తెలంగాణ 19 శాతంగా ఉంది.
- సర్వీస్ సెక్టార్ చూస్తే ఆంధ్రప్రదేశ్ 44 శాతం, తెలంగాణ 61 శాతంగా ఉంది. 17 శాతం డిఫరెన్స్ ఒక్క సర్వీస్ సెక్టార్ లో వచ్చింది. దానికి కారణం హైదరాబాద్. దీని వల్ల ఒక స్ట్రక్చర్ లోనే ఈ రాష్ట్రానికి కొన్ని ఇన్ హెరెంట్ సమస్యలు వచ్చాయి. అలాంటి సమస్యలతో విభజన జరిగింది.
- ఒక విధంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాలే.. తెలుగు జాతే ఉంది. ఒక విధంగా నాకు ఒక సాటిస్ఫాక్షన్. నేను ఆరోజు చేసిన అభివృద్ధిని తెలంగాణ కంటిన్యూ చేసుకుంది అది ఏ ప్రభుత్వం వచ్చినా.. అందువల్ల ఇబ్బందులు తగ్గాయి.
- హైదరాబాద్ అక్కడకు వెళ్లింది కొంత ఎకో సిస్టమ్ వచ్చింది. మళ్లీ ఈ రాష్ట్రంలో మనం అభివృద్ధి చేసుకోవాలి. ఇక్కడ కూడా కొన్ని అడ్వాంటేజెస్ ఉన్నాయి. ఒక రాజధాని కట్టుకునే అవకాశం.. పోలవరం నేషనల్ ప్రాజెక్టుగా పెట్టారు.. పోలవరాన్ని పూర్తి చేస్తే ప్రతి ఎకరానికి నీళ్లు ఇచ్చుకోవచ్చు. రాష్ట్రానికి సుదీర్ఘమైన తీరప్రాంతం ఉంది. ఇవన్నీ కూడా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం కూడా తెలంగాణతో సమానంగా ముందూ వెనకగా ముందుకుపోతుందన్న ఉద్దేశంతో 5 ఏళ్లు పెద్ద ఎత్తున అభివృద్ధి కోసం ముందుకు పోయాం. అదే సమయంలో సంక్షేమాన్ని కూడా బ్యాలెన్స్ చేశాం.

**2014-19లో జలవనరులపై శ్రద్ధ.. సత్ఫలితాలు :**

- ఎప్పుడూ పెట్టనంత ఇరిగేషన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కోసం ఖర్చు చేశాం. 64 వేల కోట్ల రూపాయలు 5 సంవత్సరాలలో పెట్టడం చరిత్రలో ఎప్పుడూ పెట్టని విధంగా పెట్టుబడులు పెట్టాం. దాని ఫలితాలు వచ్చాయి.

**పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ :**

- పోలవరం పూర్తయ్యే వరకు ఇమ్మీడియట్ బెనిఫిట్ రావడానికి పట్టిసీమ అని ఒక లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి నీళ్లు తీసుకొచ్చాం. రూ. 1667 కోట్లు పెడితే ఈరోజు దాని వల్ల వచ్చిన ఆదాయం చూస్తే దగ్గర దగ్గర 7, 8, 10 సంవత్సరాలలో చూస్తే రూ.44,000 కోట్ల ఆదాయం వచ్చే పరిస్థితి వచ్చింది.

**ఎయిర్ పోర్ట్స్ అభివృద్ధి :**

- విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కడప ఇవన్ని ఎయిర్ పోర్ట్స్ అభివృద్ధి చేశాం. భోగాపురం న్యూ ఎయిర్ పోర్టు కన్సీవ్ చేశాం. ఎప్పుడో ఇది ఆపరేషన్ అయి ఉండాల్సింది. కావాలని మళ్లీ క్యాన్సిల్ చేయడం, ల్యాండ్ తగ్గించడం దాని వల్ల అది పూర్తి కావాలంటే మరో రెండు సంవత్సరాలు పడుతుంది..
- ఓర్వకల్లు కర్నూలులో ఎయిర్ పోర్ట్ కూడా తీసుకువచ్చాం. అదైతే ఒక సంవత్సరంలో ప్రారంభించాం. ఒక సంవత్సరంలో పూర్తి చేశాం.

**రోడ్ల అభివృద్ధి :**

- 4,386 కిలో మీటర్లు రోడ్ నెట్ వర్క్ డెవలప్ చేశాం.

**పోర్టుల అభివృద్ధి :**

- అప్పుడున్న పోర్టులు కాకుండా మచిలీపట్నం, భావనపాడు, రామాయపట్నం కొత్త పోర్టులను ప్రారంభిస్తే, అవి కూడా పీపీపీ మోడల్ లో వెళితే మళ్లీ వాటి పాలసీ మార్చి దాన్ని ఈపీసీ మోడల్ తీసుకువచ్చి తనకు కావలసిన వాళ్లకు అప్పజెప్పే పరిస్థితికి వచ్చి అవి కూడా బాగా డిలే అయ్యే పరిస్థితికి వచ్చాయి. కాకినాడ స్పెషల్ ఎకనమిక్ జోన్ క్రింద ఎక్కడా దేశంలో లేని విధంగా ఒక 8 వేల ఎకరాలు అక్కడ మనం అక్వైర్ చేస్తే అవి కూడా దౌర్జన్యాలు జరిగి అవి కూడా వ్యక్తులే మార్చుకునే పరిస్థితికి వచ్చారు.

**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ :**

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో 5 ఏళ్లలో ఒక్క సంవత్సరం మనం రెండో పరిస్థితికి వచ్చాం. 4 సార్లు మనం నంబర్ వన్ ప్లేస్ లో ఉన్నాం.
- స్కిల్ ట్రైనింగ్ 8 లక్షల మందికి ఇవ్వగలిగాం.

**ఇండస్ట్రియల్ కారిడార్స్:**


- వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ), చెన్నై %-%బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (సీబీఐసీ) ఈ రెండు ఇండస్ట్రియల్ కారిడార్స్ ని డెవలప్ చేశాం. 14,213 ఎకరాలు ఇండస్ట్రియల్ ల్యాండ్ ని 1945 యూనిట్లకి అలాట్ చేసే పరిస్థితికి వచ్చాం.

**పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్ :**

- కియా మోటార్స్, హీరో మోటార్స్, ఏషియన్ పెయింట్స్, ఇసూజు మోటార్స్, అపోలో టైర్స్, ఫాక్స్ కాన్, సెల్ కాన్ ఇలాంటి అనేక కంపెనీలు%ౌ% ఆరోజు పెట్టుబడులంటే దానికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ తయారయ్యే పరిస్థితి వచ్చింది. పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి.

**విద్యుత్ రంగంలో సంక్షోభాలు - సవాళ్లు - మిగులు విద్యుత్ కు బాటలు:**

- 2014- 15లో 22.5 మిలియన్ యూనిట్ల కరెంట్ కొరత ఉంటే 5,6 నెలల్లోనే కరెంట్ కొరత అధిగమించి 2019 కి మిగులు కరెంట్ కూడా ఇచ్చాం. ఇంకో పక్క పర్ కేపిటా కన్జప్షన్ ఆఫ్ కరెంట్ చూస్తే 1003 యూనిట్ల నుంచి 1234 యూనిట్లకు పెంచాం.



- పెద్ద ఎత్తున ఇన్వెస్ట్ మెంట్లతో ముందుకు పోయాం. 16 లక్షల కోట్ల ఎంవోయూలు చేశాం. 5 లక్షల పైన కంపెనీలన్నీ వర్క్ లు స్టార్ట్ చేశాయి. స్టార్టెడ్ ప్రొడక్షన్ కూడా 1 కోటి 1 లక్ష 10 వేలు చేసి 7 లక్షల 72వేల ఉద్యోగాలు కూడా ఇచ్చే పరిస్థితికి వచ్చాం.

ఏనాడూ సంక్షేమం మరవలేదు :

- ఎప్పుడు కూడా సంక్షేమాన్ని విస్మరించలేదు.
- రూ.200 పెన్షన్ ను రూ.1000 కి పెంచి, రూ.1000 నుండి రూ.2000కు పెంచి అంటే 200ను 2000 అంటే 10 సార్లు పెంచిన ప్రభుత్వం, సంక్షేమం కోసం పనిచేసిన ప్రభుత్వం
- ఈరోజు మళ్లీ రూ.3000 ఉంటే ఒకేసారి రూ.4000 చేశాం. మొట్టమొదటి నెలలో చెప్పిన మాట ప్రకారం 7వేల రూపాయలు పేదవాళ్లకి ఇచ్చాం.

ఇతర అంశాలు :

- ఫామ్ లోన్ వెయివర్.. రూ.15,279 కోట్లు కష్టాల్లో ఉన్నా ఇచ్చాం.
- 43 శాతం పిట్ మెంట్ ఇచ్చి ఉద్యోగుల పక్షాన నిలబడ్డాం
- 20 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇచ్చాం.
- తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ లు తీసుకువచ్చాం.
- డ్వాక్రా సంఘాల (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ) ఆదాయం రూ. 36,000 ఉంటే రూ.84,670 లు తలసరి ఆదాయం ఇచ్చే పరిస్థితి తీసుకువచ్చాం.
- బడి పిలుస్తోంది, పేదరికంపై గెలుపు, ఆరోగ్యం పరిశుభ్రత, నీరు- చెట్టు, పొలం పిలుస్తోంది.. ఇలాంటి అనేక కార్యక్రమాలు తీసుకువచ్చాం. సంక్షేమ కార్యక్రమాలకి ఎన్ని ఇబ్బందులున్నా 34 శాతం బడ్జెట్ లో సంక్షేమానికి ఖర్చు పెట్టాం. అదే ఎకో సిస్టమ్ కంటిన్యూ అయి ఉంటే మనకు ఇన్ని ఇబ్బందులు వచ్చి ఉండేవి కావు.

32 లక్షల ఆయకట్టు స్థిరీకరణ - కొత్త ఆయకట్టుకు నాంది

- రూ.48,000 కోట్లు ఇరిగేషన్ కు బడ్జెట్ లో ఖర్చు పెట్టాం.
- రూ. 20,000 కోట్లు నీరు -చెట్టు, నరేగాలో ఖర్చు పెట్టాం.
- 32 లక్షల 30వేల ఎకరాలు ఆయకట్టు స్థిరీకరించాం.
- 45 వేల 288 ట్యాంకులను అభివృద్ధి చేశాం.
- 11 లక్షల 30వేల ఎకరాల కొత్త ఆయకట్టును తీసుకువచ్చాం.
- పట్టిసీమ ద్వారా గోదావరి నుండి కృష్ణమ్మకు నీళ్లు తీసుకొచ్చాం. మొట్టమొదట 2 నదుల అనుసంధానం ఈ రాష్ట్రంలో జరిగింది. కానీ ఐదేళ్లు ఆగిపోయింది. పట్టిసీమను కూడా ఆపరేట్ చేయలేదు. పట్టిసీమ ఆపరేట్ చేస్తే నాకెక్కడ మంచి పేరు వస్తుందో, నేనెక్కడ గుర్తొస్తానో అని దాన్ని కూడా ఆపేసిన దుర్మార్గమైన ప్రభుత్వం ఐదేళ్లలో చూశాం. కడాన నీళ్లు కూడా ఇవ్వలేకుండా చేశారు.
- పులిచింతలలో ఉండే నీళ్లు అయిపోతే నీళ్లు లేని పరిస్థితిని కృష్ణా డెల్టాకు తీసుకువచ్చారు. గోదావరి ఉన్నంత వరకు, కృష్ణా నది ఉన్నంత వరకు .. రెండు నదుల సాక్షిగా చెబుతున్నాను ఈ ప్రాంతానికి నీటి ఎద్దడి రాకూడదు కానీ అలాంటి నీటి ఎద్దడిని క్రియేట్ చేసిన మహానాయకుడు గడిచిన ముఖ్యమంత్రి..అదే ఆయన చూపించినటువంటి పరిపాలన

**ఆంధ్రుల జీవనాడి పోలవరం:**

- పోలవరానికి 15,364 కోట్లు ఖర్చు పెట్టాం. అందులో రూ.11,762 కోట్లు 2014-19లో ఖర్చు పెట్టాం. అదే తెలుగు దేశం ప్రభుత్వం కానీ ఆరోజు అధికారంలో ఉండి ఉంటే 2021కి ఆ ప్రాజెక్టు పూర్తి అయిపోయి ఉండేది.
- 2027కి వస్తుందా , 2028కి వస్తుందా ? అని ఈరోజు ఇంకో మూడేళ్లు అంటున్నాం.
- నిన్ననే అత్యవసరమైన పరిస్థితిలో పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అమెరికా, కెనడా, వేరే దేశాల్లో ఉండే ఎక్స్ పర్ట్స్ ను పిలిపించి ఒక ఎక్స్పర్ట్ కమిటీ వేశారు. ఒపీనియన్ తీసుకున్నారు. వారు చాలా స్పష్టంగా చెప్పారు .. మళ్లీ పోలవరానికి ఏ మాత్రం ఇబ్బంది లేకుండా ఉండాలంటే ప్యార్ లల్ గా మళ్లీ న్యూ డయాఫ్రమ్ వాల్ కట్టాలని..
- ఒరిజినల్ గా డయాఫ్రమ్ వాల్ కట్టింది రూ.446 కోట్లు. అదే రిపేర్లు మూడు దిక్కున జరిగాయని ఒక రిపోర్ట్ వచ్చింది. ఆ మూడు రిపోర్ట్స్ చేస్తే రూ.447 కోట్లు అవుతుంది. అయితే అది గ్యారంటీ లేదు .. అందుకనే వాళ్లు రెకమండ్ చేసింది గోదావరి ఒకేసారి 55 లక్షల క్యూసెక్స్ ఆఫ్ వాటర్ వచ్చే అవకాశం ఉంది. పెద్దగా వస్తే పీక్ పీరియడ్ లో దీనికి డిజైన్ చేసింది 55 లక్షల క్యూసెక్స్ ఆఫ్ వాటర్.. మనమందరం మాట్లాడుకుంటున్నాం త్రీ గేజెస్.. చైనాలో.. ప్రపంచంలోనే పెద్ద ప్రాజెక్టు అని. . దాని కంటే ఎక్కువ వాటర్ వచ్చే పెద్ద ప్రాజెక్టు గోదావరి.. అలాంటి గోదావరిలో కానీ ప్రమాదం వస్తే మళ్లీ చాలా ఇబ్బందులు వస్తాయనే ఉద్దేశంతోనే ఏ మాత్రం రిస్క్ తీసుకోవద్దనే ఉద్దేశంతో రూ. 990 కోట్లతో న్యూ డయాఫ్రమ్ వాల్ కన్ స్ట్రక్ట్ చేసే పరిస్థితికి వచ్చాం. అదే నిన్న రెకమండ్ చేశాం కేబినెట్ లో.
- ఒక దుర్మార్గమైన పాలనను చెప్తే.. కూర్చుంటే ఇవన్నీ విని ఉంటే బాగుండేది కానీ వినే ఓపిక లేదు ఉండే ఆ 10 మందికి కూడా.
- ఒక దుర్మార్గమైన పాలన వల్ల రూ.466 కోట్లతో అయిపోయిన ప్రాజెక్టును ఈరోజు 990 కోట్లు ఖర్చు పెట్టే పరిస్థితికి వచ్చింది. కాలయాపన చేయడం వల్ల 2021కి అయ్యే ప్రాజెక్టును 2027,2028కి పోస్ట్ పోన్ అయ్యే పరిస్థితి వచ్చింది.
- పోలవరం పూర్తి అయి ఉంటే రూ.45,000 కోట్లు ఆదాయం వచ్చేది. డ్యామేజీలు, అదనపు ఖర్చు రూపేణా రరూ. 4,900 కోట్లు అవుతుంది. హైడల్ పవర్ వచ్చి ఉంటే రూ.3000 కోట్లు ఆదాయం వచ్చేది. ఒక్క పోలవరంపై వచ్చిన నష్టం రూ.55,000 కోట్లు.

**ఇతర ప్రాజెక్టులు:**

- పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ 2,15,000 ఎకరాలు
- బొడ్డేపల్లి రాజగోపాల రావు వంశధార 2,10,520 ఎకరాలు
- హంద్రీనీవా సుజల స్రవంతి 1,93,000 ఎకరాలు
- సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి 1,64,000 ఎకరాలు
- శ్రీ కృష్ణదేవరాయ గాలేరు నగరి సుజల స్రవంతి 65,000 ఎకరాలు
- కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ 60,000 ఎకరాలు .. ఇవన్నీ కూడా కొత్త ఆయకట్టు క్రియేట్ చేసింది ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం.

**న్యూఎపిక్ సెంటర్ ఆఫ్ గ్రోత్ -అమరావతి:**

- అమరావతి రాజధాని వరల్డ్ బెస్ట్ సిటీగా తయారయ్యేది.
- ఈరోజు దేశంలో ఒక ఆస్పిరేషన్ ఉంది కొత్త నగరాలు రావాలని.. ఇప్పుడు వచ్చిన నగరాలన్నీ చాలా పూర్వం వచ్చినవి.
- ఆరోజు హైదరాబాద్ లో హైదరాబాద్, సికింద్రాబాద్ అని రెండు నగరాలు ఉంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యత ఇవ్వాలని నేను సైబరాబాద్ నగరాన్ని యాడ్ చేశాను. ఆ పేరు నేనే పెట్టాను. బిల్ క్వింటన్ వచ్చారు ఆరోజు ఇనాగరేషన్ చేసే పరిస్థితికి వచ్చాం.
- ఆరోజు కానీ అమరావతి ఇదే స్పీడ్ లో జరిగి ఉంటే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీగా తయారయ్యేది. అమరావతి ఫస్ట్ లెటర్ ఏ, లాస్ట్ లెటర్ ఐ..
- అక్కడ హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ..ఇక్కడ అమరావతి దేవతల రాజధాని.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా తయారై ఉండేది.. దాన్ని దుర్మార్గులు దెబ్బతీసే పరిస్థితికి వచ్చారు.
- రాజధాని విషయంలో స్ఫూర్తి కూడా ఇంపార్టెంట్. 34,400 ఎకరాలు, 29,966 మంది రైతులు ఒక్క డిస్ప్యూట్ లేకుండా పూర్తిగా వాలంటీర్ గా, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ల్యాండ్ ఇచ్చే పరిస్థితికి వచ్చారు.
- రూ.41,171 కోట్లకు టెండర్లు పిలిచాం. రూ. 4,318 కోట్ల పనులు అయ్యాయి. రూ. 1268 కోట్లు ఇంకా పెండింగ్ బిల్స్ ఉన్నాయి.
- అమరావతి పూర్తి అయి ప్రపంచం చర్చించుకునే విధంగా ఉండేది..
- ఒకప్పుడు నేను ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా అక్కడి వారి చెప్పేవాడిని మీరు హైదరాబాద్ రమ్మని.. వాళ్లు అడిగేవాళ్లు హైదరాబాద్ అంటే మీది పాకిస్థాన్ హైదరాబాదా ? లేక ఇండియా హైదరాబాదా అని.. నేను గర్వంగా చెప్పేవాడిని ఇండియా హైదరాబాద్ అని..
- ఇప్పుడు ప్రపంచంలో హైదరాబాద్ గురించి చెప్పక్కర్లేదు.. పాకిస్థాన్ హైదరాబాద్ ఎక్కడో ఉంది.. ఇండియా హైదరాబాద్ ను ప్రపంచ పటంలో పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కూడా మీకు తెలియజేస్తున్నాను.
- అమరావతి కూడా ప్రపంచంలో ఒక మేలైన నగరంగా ఉండేది.
- 50వేల నుండి లక్ష మంది అక్కడ నివాసం ఉన్నారు. ఇది మనం మరింతగా ముందుకు తీసుకువెళ్లేవాళ్లం. 7 లక్షల ఉద్యోగాలు వచ్చేవి.. ఈరోజు ఇది డెవలప్ అయి ఉంటే కనీస సంపద రూ.2 లక్షల నుండి 3, 4 లక్షల కోట్ల రూపాయల ఆస్తి ప్రభుత్వానికి వచ్చేది.. ఇది కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చింది..
- మళ్లీ అమరావతికి పూర్వ వైభవం వస్తుంది.. ప్రపంచం మొత్తం చర్చించే రోజు తప్పకుండా తీసుకువస్తాం

**ఎకనమిక్ గ్రోత్ లో టాప్ ప్లేస్ లో ఆంధ్రప్రదేశ్:**

- 5 సంవత్సరాలలో ఎకనమిక్ గ్రోత్ 13.5 శాతం..టాప్ -3లో మనది ఒకటి. దాదాపుగా నెంబర్ 1 గా చేయగలిగాం.
- మాన్యుఫ్యాక్చరింగ్ 10 శాతం.. ఆల్ ఇండియా లో చూస్తే 8.4 శాతం.
- ప్రైమరీ సెక్టార్ అంటే వ్యవసాయం అనుబంధం 16 శాతం .. అందులో కూడా ఆక్వా కల్చర్ 29.6 శాతం గ్రోత్ వచ్చింది. 7 లక్షల 72 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి.
- స్టేట్ ఓన్ రెవెన్యూ గ్రోత్ అంటే మన ఆదాయం 13.2 శాతం పెరిగింది. దేశంలో సెకండ్ ఫాస్టెస్ట్ అమాంగ్ మేజర్ స్టేట్స్ అన్నింటిలో మనది రెండో రాష్ట్రంగా ముందుకు పోయాం.
- పర్ కేపిటా ఇన్ కమ్ గ్రోత్ .. ప్రతి ఒక్కరికి తలసరి ఆదాయం పెరిగినప్పుడే మనం చేసే పనుల యొక్క ఫలితాలు తెలుస్తాయి. ఆరోజు మనం 13.2 శాతంకు పెంచాం. ఆలిండియా లెవల్లో 9.7 శాతం .. అంటే ఆలిండియా కన్నా 3.5 పర్సెంట్ తలసరి ఆదాయం పెంచిన రాష్ట్రం మన రాష్ట్రం.
- ఆరోజు తెలంగాణ కంటే కూడా ఆల్ పెరా మీటర్స్ లో మనం ముందుకు పోతున్నాం. తెలంగాణలో బెస్ట్ ఎకో సిస్టం ఉంది. ఆటో ఫైరట్ లో ఉంది. వాళ్లు ఎవరూ డిస్టర్బ్ చేయలేదు. మనం దాంతో సమానంగా పోవాలని ఉద్దేశంతో వెళ్లాం. స్ట్రాంగ్ ఫౌండేషన్ వేశాం.
- అక్కడినుండి గత చరిత్ర 2019 ప్రారంభమైంది. ఫిగర్స్ అన్నీ చూస్తే చాలా అధ్వాన్నమైన పరిస్థితికి వచ్చాం.
- డిక్లైన్ ఇన్ గ్రోత్ ఆఫ్ అగ్రికల్చర్ మరియు సర్వీస్ సెక్టార్.. వ్యవసాయం లో 2014-19లో 16 శాతం సీఏజీఆర్ పెరిగితే ఇక్కడకు (2019-24) వచ్చేసరికి 10.3 శాతం. అంటే 5.7 శాతం వ్యవసాయం గ్రోత్ ఐదేళ్లలో తగ్గిపోయింది. అంటే రైతులకు ఎంత ఆదాయం తగ్గింది, రైతులకు ఏ విధంగా అప్పులు పెరిగాయి దీన్ని బట్టే మనకు అర్థమవుతుంది.
- అదే సమయంలో సర్వీస్ సెక్టార్ 11.9 శాతం పెరిగితే 2019-24లో 9.9 శాతం అంటే 2.2 శాతం తగ్గింది.. ఓవరాల్ గా గ్రోత్ రేట్ చూస్తే 13.5 శాతం ఆరోజు పెరిగితే 10.5 శాతం కు వచ్చాం. అంటే 3 శాతం తగ్గాం.
- ఓవరాల్ గా మీరు చూసినప్పుడు 6 లక్షల 94 వేల కోట్లు జీఎస్ డీపీ కాంట్రిబ్యూషన్ తగ్గింది. దాని వల్ల మన రాష్ట్రానికి రావాలసిన ఆదాయం చూస్తే రూ.76,195 కోట్ల ఆదాయం తగ్గింది. ఎప్పుడు కూడా మనం గుర్తుపెట్టుకోవాల్సింది
- సంపద సృష్టిస్తే ఆ సంపద వల్ల రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. వ్యక్తుల ఆదాయం పెరుగుతుంది. అదే మాదిరిగా ఇంకో పక్కన చూస్తే కోవిడ్ లెక్కేసుకున్నా రూ.52,197 కోట్లు వచ్చేది.
- కొత్తగా మేజర్ ఇండస్ట్రీలు రాలేదు. సెంట్రల్ సెక్టార్ స్కీమ్ లు రూ.6600 కోట్లు రిలీజ్ చేయలేదు. వాటిని ఉపయోగించుకోలేకపోయాం. తద్వారా పేదవారికి న్యాయం జరగలేదు.
- అమరావతి, పోలవరం, రోడ్లకి పెట్టుబడులు చాలా రాగా కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ తగ్గించారు.
- యాంటీ ఇండస్ట్రియల్ పాలసీ 227 ల్యాండ్స్ అలాట్ చేస్తే విత్ డ్రా చేయించారు. వారిని తరిమేశారు
- జీఎస్ డీపీ 6.94 లక్షల కోట్లకు తగ్గిపోయే పరిస్థితి వచ్చింది. తద్వారా రూ.76, 195 కోట్ల ఆదాయం తగ్గే పరిస్థితి వచ్చింది.
- ద్రవ్యోల్బణం 2014-19లో 4.5 శాతం తగ్గితే , 2019-24లో 6.2 శాతం పెరిగింది. అంటే 1.7 శాతం అధికంగా ద్రవ్యోల్బనం వచ్చింది.
- ట్యాక్సులు విపరీతంగా పెంచారు. కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, ఇసుక ఛార్జీలు పెంచారు. చివరికి చెత్త మీద కూడా పన్ను వేసి ప్రజలను ఇబ్బందికి గురిచేసిన దుస్థితి.

**ఆదాయం తగ్గింది.. అప్పు పెరిగింది :**

- 9 లక్షల 74 వేల కోట్ల అప్పులు చేశారు. ఇంకా కొన్ని లెక్కలు రావాల్సి ఉంది.
- తలసరి అప్పు రూ.74,790 నుండి రూ.1,44,336కు పెరిగింది. ఆదాయం 13.2 శాతం నుండి 9.5కి తగ్గింది.
- పేదవారికి ఉపయోగపడే కార్యక్రమాలేవీ గత ప్రభుత్వం చేయలేదని స్పష్టమవుతోంది.
- స్థానిక నిధులు, ఉద్యోగుల సేవింగ్స్, సీఎస్ఎస్ మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వకుండా నిర్వీర్యం చేశారు
- ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ సర్వీస్ పేరుతో 33 సంస్థలు, సొసైటీలు, కంపెనీల ద్వారా అప్పులు చేసి నిధులు పక్కదారి పట్టించారు.
- స్టేట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ పేరుతో అప్పులు చేశారు. తాకట్టులు పెట్టారు
- మద్యపానం నిషేధాన్ని 25 ఏళ్లకు తాకట్టు పెట్టి ఆ ఆదాయాన్ని ప్రోగ్రాంలకు ఇచ్చారు.

**భవిష్యత్ ఆదాయం:**

- ఏపీఎస్‌బీసీఎల్ , ఏపీఎస్‌డీసీ పేరు పెట్టి లిక్కర్ సేల్స్. ఒకపక్క సిటిజన్స్, హైకాస్ట్, లో-క్వాలిటీ లిక్కర్. ఇక్కడ వ్యాట్ వేశారు. వ్యాట్ కూడా స్పెషల్ మార్జిన్ పేరుతో వ్యాట్ నుంచి ఆ ఫండ్స్ ను డైవర్ట్ చేశారు స్పెషల్ మార్జిన్ పేరుతో. ఆ డబ్బులు ఇప్పటికి రూ.20,676 కోట్లు డైవర్ట్ చేసి ఏపీఎస్‌బీసీఎల్ స్పెషల్ మార్జిన్ వేసి గవర్నమెంట్‌కి ఇచ్చారు.
- 'అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్' వేసి రూ.14,275 కోట్లు ఇప్పటివరకు ఎస్క్రోవ్ ఇచ్చారు. నేరుగా ఎస్క్రో నుంచి గవర్నమెంట్‌కి వస్తుంది ట్రెజరీకి వన్ డే ప్లస్ అని పెట్టి నెక్స్ట్ డే ఈ డబ్బులంతా అప్పులకు వెళ్లిపోతుంది. మొత్తం కలిసి అక్కడకు వచ్చేటప్పటికి గవర్నమెంట్‌కి రావడం ఇవన్నీ కూడా 15 ఇయర్స్ రెవెన్యూని డైవర్ట్ చేయడం కోసం 'ఏఆర్ఈటీ' పెట్టారు. అంటే 15 ఏళ్లు కడుతూనే ఉండాలి.
- మనం కూడా ఇంక ఈరోజు నుంచి మనకు వచ్చిన ఆదాయం, కాస్తోకూస్తో ఎక్సైజ్‌లో వస్తే అప్పులు కట్టడానికి సరిపోతుంది.
- సాధారణంగా గవర్నమెంట్ అంటే ఎవడు చేసిన తప్పులున్నా అది ప్రజల మీద చేసిన తప్పులే. భారం కూడా ప్రజల కోసం పెట్టిన భారాలే.
- ఇప్పుడు ఇంక 15 ఏళ్లు ఆ డబ్బులు వెళ్తూనే ఉంటాయి ఈ రూటులో. అందుకే.. తాగండి, తాగించండి.. ఇప్పుడు మొత్తం ఊడ్చేసి వెళ్లిపోయాడు.
- మద్యపాన నిషేధం అన్నాడు అయిపోయింది. ఇది మీరందరూ మళ్లీ అర్థం చేసుకోవాలి. డబ్బుల కోసం వినూత్నంగా ఆలోచించడం. ఎవరికీ ఈ ఆలోచన వచ్చి ఉండదు ప్రపంచంలో. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎవరికీ రాలేదు. ఎక్సైజ్‌లో కూడా డబ్బులు డైవర్ట్ చేయొచ్చు, లేకపోతే ఈ విధంగా అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ వేయొచ్చు, వ్యాట్ కాకుండా స్పెషల్ మార్జిన్ ద్వారా కలెక్ట్ చేయొచ్చు, ఈ రెండూ కలెక్ట్ చేసి మళ్లీ సంక్షేమ కార్యక్రమాలకు డైరెక్ట్‌గా పెట్టొచ్చు, లేకపోతే ఆయన లూట్ చేసినదానికి మిగిలిన డబ్బులంతా ఇక్కడ డైవర్ట్ చేశాడు పీనట్స్ అన్నీ. అంటే ఎంత అరాచకం అంటే అంత అరాచకాలు చేసే పరిస్థితికి వచ్చారు.
- మొన్న కాల్చి వాతలు పెట్టారు విశాఖపట్నం వాసులందరూ. ఈరోజు మీరిక్కడ చూస్తే గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ 24 ఎకరాలు, రూ.359 కోట్లకు తాకట్టు పెట్టారు. డైరీ.. 30 ఎకరాలు, రూ.309 కోట్లకు తాకట్టు పెట్టారు. గవర్నమెంట్ ఐటీఐ కాలేజ్ 17 ఎకరాలు రూ.270 కోట్లకు తాకట్టు పెట్టాడు.

2 లో

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు-అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**రాజధాని వార్తలు, అమరావతి:**

● రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాన్ని బలపరుస్తున్నాం.

● తెలుగు ప్రజలు పలు సందర్భాల్లో అనేక ఇబ్బందులు పడ్డారు. పొట్టి శ్రీరాములు త్యాగఫలమే మద్రాసుతో ఉన్న మనకు ప్రత్యేకంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది.

● 1953 అక్టోబరు 1న కర్నూలు కేంద్రంగా మొదట ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం. తర్వాత ఆంధ్ర-తెలంగాణ భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైంది.

● దేశంలో మొదటిసారి ఆంధ్రప్రదేశ్ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికింది.

● 2014లో మళ్లీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలుగా ఏర్పడ్డాయి. దీంతో శాశ్వత చిరునామా లేకుండా మనం ఇబ్బంది పడ్డాం.

● నవ్యాంధ్ర ఏర్పడి పదేళ్లైంది. అయినా రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నాం.

● మా హయాంలో అమరావతిని రాజధానిగా ప్రకటిస్తే...గత ప్రభుత్వం మూడు రాజధానుల ముచ్చట తీసుకొచ్చింది.

● తెలుగు జాతిని ప్రపంచానికి పరిచయం చేసిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు నేలపైన పుట్టిన పీవీ నరసింహారావు అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు.

● ఆర్థిక ఇబ్బందుల వల్ల కనీసం బడ్జెట్ కూడా పెట్టుకోలేక మళ్లీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

● పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణ వల్ల పబ్లిక్ ప్రవేటు పార్టనర్ షిప్ పెరిగింది. నరేంద్రమోడీ తీసుకొచ్చిన వికసిత్ భారత్ 2047 విజన్ లో భాగంగా ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

● సమైఖ్య ఆంధ్రప్రదేశ్ లో విజన్ 2020 తయారు చేసి అభివృద్ధికి బాటలు వేశాం. అభివృద్ధి చేసుకోవడం వల్ల నేడు దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

● మనమంతా సమిష్టిగా పనిచేస్తే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా చేసుకోవచ్చు.

● సుమారు 2, 3 కోట్ల మంది తెలుగువాళ్లు విదేశాల్లో ఉన్నారు. ఎక్కువమంది అమెరికాలో ఉన్నారు. అమెరికాలో గత పాతికేళ్లలో వచ్చిన మార్పువల్ల మన భారత సంతతికి చెందిన వారి తలసరి ఆదాయం 1.19 లక్షల డాలర్లుగా ఉంది. మన తరువాత తైవాన్ సంతతికి చెందిన వారి తలసరి ఆదాయం 95,700 డాలర్లుగా ఉంది.

● గత ప్రభుత్వం ఒక్కటే ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టామని గొప్పగా చెప్పుకుంది. మారుమూల ప్రాంతాల్లో సరైన టీచర్లు లేకుండా చదువుకుని అత్యధిక ఆదాయం సాధిస్తున్న స్థితిలో ఉన్నారు. ఇది భారతీయులు...తెలుగువారి సామర్థ్యం.

● గత ఐదేళ్లలో జరిగిన పరిస్థితులు కూడా ఈ సభలో నెమరు వేసుకోవడం చాలా అవసరం.

● జూన్ 4న వచ్చిన ఎన్నికల ఫలితాలు ఒక కొత్త చరిత్ర సృష్టించాయి. ఇది ప్రజా చైతన్యానికి నిదర్శనంగా నిలిచాయి.

● ఎన్డీయే కూటమికి 57 శాతం ఓట్లు వచ్చాయి. చరిత్రలో ఏ పార్టీకి ఈ స్థాయిలో ఓట్లు రాలేదు. నా రాజకీయ జీవితంలో ఇలాంటి విజయం ఎన్నడూ చూడలేదు.

● ఇది మాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం. ఎంపీలకు సాధారణంగా 90 వేలు 80 వేలు మెజార్టీ వస్తుంది. కానీ ఎమ్మెల్యే అభ్యర్థులకు 90 వేల పైన మెజార్టీ రావడం సంతోషకరం.

● 2014లో రాష్ట్ర విభజన జరిగింది. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఆ ఎన్నికల్లో పోటీ చేయకుండా సహకరించిన వ్యక్తి పవన్ కల్యాణ్.

● నన్ను అరెస్టు చేసినప్పుడు జైలుకొచ్చి పరామర్శించి అనంతరం ప్రభుత్వ ఓట్లు చీలకూడదని పొత్తును ప్రకటించారు. టీడీపీ, జనసేన కలిసిన తర్వాత బీజేపీ కూడా కలయికకు ముందుకొచ్చింది.


● మూడు పార్టీలు కలిసి సునామీ సృష్టించాయి. ఈ విజయాన్ని ఎవ్వరూ ఊహించలేదు. ఈ రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టి అన్ని విధాలా అభివృద్ధి చేసేవరకు ఏమాత్రం ఆలోచించకుండా సమైఖ్యంగా ముందుకు వెళ్దామని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానికి మేము హామీ ఇస్తున్నాం.

● మొన్నటి ఎన్నికల్లో రాష్ట్రం కోసం, తమ బిడ్డల కోసం, భవిష్యత్ తరాల కోసం ప్రజలు ఇచ్చారు.

● ఉపాధి కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిన వలస కూలీలు సైతం వచ్చి ఓట్లు వేశారు. వివిధ దేశాల్లో ఉండే తెలుగువారు సైతం లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని వచ్చి ఓట్లు వేశారు.

● ఎప్పుడూ ఓటేయడానికి రానివాళ్లు కూడా వచ్చి అర్ధరాత్రి వరకూ ఉండి ఓట్లేశారు. వాళ్లందరికీ నేను ఈ సభ ద్వారా శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా.

● 5 ఏళ్ల పాటు ప్రజలు నరకం చూశారు. నరకమంటే ఎలా ఉంటుందో గతంలో చూశాం.



రాష్ట్ర చరిత్రలో గత పాలనలో చీకటి రోజులు చూశాం.

● ఆస్తుల సెటిల్ మెంట్, దొరికిన భూములు, 40 ఏళ్లుగా సంపాయించిన ఆస్తులను సైతం మెడమీద కత్తి పెట్టి రాయించుకున్నారు.

● ఆడబిడ్డల ప్రాణానికి రక్షణ లేదు...మనిషి ప్రాణానికి విలువ లేకుండా చేశారు. క్షేమంగా ఇంటికి తిరిగొస్తామనే ఆశ ఎవ్వరికీ లేని పరిస్థితిని గత ఐదేళ్లు చూశాం.

● ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, విధ్వంసాలు, కబ్జాలు, దాడులు, కేసులే.

● ఇదే సభలో ఉన్న సభ్యులు కూడా గత ప్రభుత్వంలో చాలా మంది ఇబ్బందులకు గురయ్యారు.

● స్పీకర్ స్థానంలో కూర్చొన్న మీలాంటి వ్యక్తిపైన కూడా అత్యాచారయత్నం కేసు పెట్టి వేధించారు. ఇవన్నీ తలచుకుంటే ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నాను. ధూళిపాళ్ల నరేంద్ర, అచ్చెన్నాయుడుపై కేసులు పెట్టారు. రఘురామకృష్ణరాజు ఏమవుతాడో తెలియని పరిస్థితిని కల్పించారు.

● ఉపాధి లేదు, ఉద్యోగాలు లేవు. బాధపడని వర్గం లేదు. జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయి. అంతటా అభద్రత....అశాంతి, ఆందోళన, అసంతృప్తి వల్లే వీటన్నిటి వల్లే మాకు ఇంతటి మెజార్టీ వచ్చింది.

● గతంలో అహంకారంతో విర్రవీగిపోయారు. అసమర్థత, అవినీతి, విధ్వంసంతో వ్యవస్థలను ఏవిధంగా నాశనం చేశారో చూశాం. రాష్ట్రం బ్రాండ్ ఇమేజీని దెబ్బతీశారు.

● అమరావతి దేవతల రాజధాని. అలాంటి అమరావతిని విధ్వంస చేశారు.

● రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్రం బడ్జెట్‌లో పెట్టింది.

● ఈ రోజు అమరావతి నిర్మాణం పూర్తయింటే రూ.2 లక్షల కోట్ల సంపద మనకు వచ్చిండేది. అప్పులు చేసే అవస్థ తీరేది.

● జీవనాడి పోలవరం 72 శాతం పూర్త చేశాం...అనుకున్నవన్నీ కొనసాగించి ఉంటే 2021 నాటికి పూర్తైపోయిండేది. కావాలని కాంట్రాక్టరును మార్చారు. రివర్స్ టెండరింగ్ అంటూ ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారు.

● మళ్లీ డయాఫ్రం వాల్ నుంచి మొదలుపెట్టాలి. కాఫర్ డ్యాం నుంచి పని మొదలుపెట్టాలి. కేంద్రం ఈ రోజు బడ్జెట్‌లో పోలవరాన్ని వీలైనంత తొందర్లో పూర్తి చేస్తామని కేంద్రం నిర్దిష్టమైన హామీ ఇచ్చింది.

● వ్యవసాయ శాఖ పూర్తీగా మూతపడిపోయింది. కాలువల్లో పూడిక తీయలేని పరిస్థితి. వర్షాలు పడితే పొలాలన్నీ నీట మునిగిపోయే పరిస్థితి కల్పించారు.

● ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. ఉన్న ప్రాజెక్టుల గేట్లకు కూడా గ్రీజు కూడా పెట్టలేకపోయారు.

● కొన్ని చోట్ల గేట్లు కొట్టుకుని పోతే తిరిగి వాటిని అమర్చలేని పరిస్థితి. అంతటి భయంకరమైన పాలనను మనం చూశాం.

● ప్రభుత్వ టెర్రరిజంతో పెట్టుబడులు పరారయ్యాయి. అమరరాజా పరిశ్రమను అన్ని విధాలా ఇబ్బందులు పెట్టారు. చవరకు పెట్టుబడులు వేరే రాష్ట్రానికి వెళ్లే పరిస్థితి కల్పించారు.

● సొంతరాష్ట్రంలో పుట్టిన పారిశ్రామికవేత్త కూడా పెట్టుబడి పెట్టలేని పరిస్థితి కల్పించారు.

● దేశంలోనే ఎక్కువ శాతం నిరుద్యోగం ఉన్న రాష్ట్రం ఏపీ. ఐదేళ్లలో విపరీతంగా క్రైం రేటు పెరిగింది. దళితుల హత్యలు పెరిగాయి.

● ప్రజాస్వామ్యాన్ని కాపాడమని అసెంబ్లీకి ప్లకార్డు పట్టుకొచ్చారు. దళితుడి శవాన్ని డోర్ డెలివరి చేసిన వ్యక్తి కూడా ఆ ప్లకార్డు పట్టుకుని వచ్చాడు. అబ్దుల్ సలాం కుటుంబాన్ని నేనెప్పుడూ కూడా మరచిపోలేను. బాధలు భరించలేక అబ్దుల్ సలాం కుటుంబ సభ్యులు ఆత్మహత్య చేసుకున్నారు.

● అబ్దుల్ సలాం కుటుంబాన్ని పరామర్శించనటువంటి నాటి ముఖ్యమంత్రి నిన్న అదే పార్టీకి ఒకప్పుడు చెందిన ఇద్దరు వ్యక్తులు వ్యక్తిగత కారణాల వల్ల ఒకతను చంపితే దాన్ని రాజకీయం చేస్తూ ఢిల్లీకి పోయి ధర్నా చేయడానికి వెళ్లాడు. ఈ సభకు రాకుండా, సభకు వచ్చే ధైర్యం లేదు.

● డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగిన నేరానికి అతడ్ని వేటాడి వేటాడి పిచ్చివాడ్ని చేసి నడిరోడ్డులో చంపేశారు.

● పెంచిన మద్యం రేట్ల గురించి విమర్శించాడనే నెపంతో ఓం ప్రతాప్ ను చంపి ఆత్మహత్య కింద సృష్టించారు.

● బాపట్ల జిల్లాలో పదో తరగతి బాలుడిపైన అమర్నాథ్ గౌడ్...తన అక్కని అవమానిస్తున్నారని ప్రశ్నించినందుకు పెట్రోలు పోసి తగలబెడితే తగలబెట్టారు...ఆ నిందితులకు రక్షణ కల్పించారు.

● సభలో నాకు జరిగిన అవమానం నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. ఆ ఒక్క రోజే నేను బాధపడ్డా.గత పాలకులు చేసిన అవమానానికి ఇది కౌరవ సభ, ఈ సభలో నేనుండను, దీన్ని గౌరవ సభ చేసిన తరువాత మళ్లీ ఈ సభలో అడుగుపెడతాను అని ఆ రోజు ప్రతిజ్ఞ చేసి బయటకు వచ్చాను. నా బాధను చెప్పుకోవడానికి కూడా నాకు మైకు ఇవ్వలేదు.

● పవన్ కల్యాణ్ ను ఎన్నోసార్లు వ్యక్తిగతంగా విమర్శించారు.

● హూ కిల్డ్ బాబాయ్ ఇది మొదటి నుంచి నా ప్రశ్న. మళ్లీ ఇప్పుడు కూడా అడుగుతున్నా...హూ కిల్డ్ బాబాయ్

● వివేకానంద రెడ్డి హత్య ఎన్నో ట్విస్ట్ లు తిరిగింది. విచారణ చేసిన సీబీఐపైనే ఆరోపణలు చేయించారు.

● విచారణాధికారిపై కేసు పెడితే హై కోర్టు కెళ్లి బెయిలు తీసుకొనే పరిస్థితి వచ్చింది. ఇది రాష్ట్ర చరిత్రలో నేనెప్పుడూ చూడలేదు.

● నేరస్థుడే ముఖ్యమంత్రి అయితే పోలీసులు కూడా ఇక నేరస్థులకు వంత పాడాల్సి వస్తే ఏం జరగాలో అవన్నీ మన రాష్ట్రంలో జరిగాయి.

● సీబీఐ లాంటి సంస్థ వివేకానందరెడ్డి మర్డర్ కేసులో నిందితుడ్ని అరెస్టు చేయడానికి వెళ్లి మేం అరెస్టు చేయలేమని తిరిగి వచ్చేశారు...ఇది ఎవరైనా ఊహించగలరా.?

● కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామా చూశాం. కోడికత్తి డ్రామా పనిచేసింది కానీ, గులకరాయి డ్రామా పనిచేయలేదు. అప్పటికే అర్థమైపోయింది ప్రజలకు.

● 41 వేల కోట్లు అవినీతి జరిగిందని సీబీఐ ఛార్జి షీటు వేసింది. కనీసం అది చూసిన తరువాతైనా మారతారని నేను అనుకున్నాను.

● డబ్బుల పిచ్చితో ఇసుక మద్యం, మైనింగ్, భూములు, సెటిల్‌మెంట్లు చేసి లక్షల కోట్ల రూపాయలు దోపిడీ చేశారు.

● అసమర్థ నిర్ణయాలతో అభివృద్ధి లేక ఆర్థిక వ్యవస్థ పూర్తీగా చిన్నా భిన్నమైపోయింది 2014-2019 మధ్య అభివృద్ధి సీఏజీఆర్ 13.5 శాతం ఉంది. 2019 నుంచి యధేచ్ఛగా జరిగిన విధ్వంసం వల్ల వృద్ధి రేటు బాగా పడిపోయింది.

● మూల ధన వ్యయాన్ని 60 శాతం తగ్గించేశారు. జలవనరులపై 56 శాతం ఖర్చు తగ్గించారు. రోడ్లపైన 85 శాతం తగ్గించారు. ఈ రోజు రోడ్లు చూస్తే ప్రభుత్వానికి ఒక సవాల్ గా మారింది. ఈ రోడ్లన్నీ మళ్లీ బాగుచేసే బాధ్యత తీసుకుంటున్నాం.

● రెవెన్యూ వార్షిక వృద్ధి రేటు 12.8 శాతం నుంచి 8.1 శాతానికి తగ్గిపోయింది. మూలధన వ్యయం వృద్ధి 26.4 శాతం నుంచి 3.4 శాతానికి తగ్గిపోయింది. ఒక శాతం వృద్ధి రేటు వల్ల రూ.15వేల కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. ఈ రోజు 10 శాతం వృద్ధి రేటును 15 శాతం చేయగలిగితే రూ.75వేల కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. కానీ అభివృద్ధి తగ్గిపోయింది.

● ఈ విషయాలన్నీ తెలపడం కోసమే శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నాం. ఇప్పటికే నాలుగు శ్వేతపత్రాలు విడుదల చేశాం. మరో మూడు శ్వేతపత్రాలను సభలో మూడు రోజుల పాటు ప్రవేశపెడతాం. ఒక్క భూముల్లోనే 1.75 లక్షల ఎకరాలను ఇష్టానుసారం దోచుకున్నారు.

● 500 కోట్లు ఖర్చుపెట్టి కొండంతా తొలిచేసి ప్యాలెస్ కట్టారు. ఆ ప్యాలెస్ అంట ఎందుకు కట్టారంటే ప్రధాన మంత్రి, రాష్ట్రపతి వస్తారంట వాళ్ల కోసమని చెప్పున్నారు.

● ఈ అసెంబ్లీ సమావేశాలు అయ్యాక ఎమ్మెల్యేలతో పాటు నేను కూడా రిషికొండ ప్యాలెస్ సందర్శిస్తాను. ఆ ప్యాలెస్ ఏం చేయాల్నో కూడా నాకు అర్థం కావడం లేదు. ఎవరికివ్వాలి, ఏం చేయాలి?

● 7 స్టార్, 9 స్టార్ హోటల్స్ కూడా దాని ముందు ఏం పనిచేయవు.

● అధికారంలోకి రాగానే ప్రజావేదిక కూల్చి శిథిలాలు కూడా తీయలేదు. అందుకే కసిగా అమరావతి నిర్మాణం కోసం ముందుకెళదాం

● విద్యుత్తు రంగంపై 1.29 లక్షల కోట్లు అప్పులున్నాయి. ఒక్క మైనింగ్ డిపార్టుమెంటు 20 వేల కోట్లు దోచుకున్నారు.

● ఇసుక దోపిడి జరుగుతోందని ఎవరైనా రోడ్డుమీదకు వస్తే ఇంటి వద్దనే వాళ్లందర్నీ నిర్బంధించి పోలీసు కాపలాలు పెట్టారు.

● ఒక వ్యక్తి చెడ్డ వాడు అయితే కుటుంబం నష్టపోతుంది. పాలకుడు నేరస్థుడు, దోపిడీదారుడైతే ఆ రాష్ట్రం మొత్తం నష్టపోతుంది. 2019లో నేను దండం పెట్టి అడిగినా... ప్రజలు కూడా ఆశపడ్డారు ఏదో చేస్తాడని నమ్మారు.

● శాశ్వతంగా రాజకీయాలకు అర్హతలేని వ్యక్తి జగన్. రాజకీయాల్లో ఎవరైనా ఉండొచ్చు కానీ ఇలాంటి వ్యక్తులు మాత్రం ఉండటానికి అర్హత లేదు.

● చిన్న పార్టీకి చెందిన నాయకుడిపైన అయినా దాడి చేయాలన్నా, విమర్శించాలన్నా భయపడే రోజులుండేవి. అవన్నీ పోయి ఇష్టానుసారం ప్రవర్తించారు.
ఎన్నికలయ్యాక కూడా కక్ష తీర్చుకునే పరిస్థితి

Remaining see in rajadhanivartalu.com

రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి గత ప్రభుత్వమే కారణం.

● 1వ పేజీ తరువాయి

## రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి గత ప్రభుత్వమే కారణం

కడాన.. పోలీస్ క్వార్టర్స్ 9 ఎకరాలు, రూ.215 కోట్లకు తాకట్టు పెట్టారు. ట్రైనింగ్ , ప్రొడక్షన్ సెంటర్ ఆఫ్ డిసేబ్ల్డ్ వెల్ఫేర్.. పాపం వాళ్లను కూడా అమ్మేశాడు 19 ఎకరాలు రూ.157 కోట్లకు తాకట్టు పెట్టారు. ఈఈ బంగ్లా 10 ఎకరాలు రూ.203 కోట్లు, ఆర్%డ%బి క్వార్టర్స్ 3 ఎకరాలు రూ.99 కోట్లు, కడాన రైతు బజార్‌ను కూడా వదిలి పెట్టలేదు 4 ఎకరాలుంటే రూ.90 కోట్లకు తాకట్టు పెట్టాడు. సర్క్యూట్ హౌస్.. మనం ఉండే అప్పుడప్పుడు పోయుంటారు దానిని కూడా 3 ఎకరాలు రూ.81 కోట్లకు పెట్టాడు. పీడబ్ల్యూడీ ఆఫీస్ 4 ఎకరాలు రూ.79 కోట్లు, కడాన సెరికల్చర్ 6 ఎకరాలు రూ.47 కోట్లు, తహసీల్దార్ ఆఫీస్, సీతమ్మధార ఒక ఎకరా రూ.34 కోట్లు.. ఇంక మిగిలినవన్నీ వీళ్లు కబ్జా చేశారు, ఇవన్నీ తాకట్టు పెట్టారు. రూ.1,941 కోట్లు విశాఖపట్నంలో ఆస్తులు తాకట్టు పెట్టారు, ఒక రూ.40వేల కోట్ల ఆస్తుల్ని కబ్జా చేశారు. ఈ రెండూ.. అదే కేపిటల్, అందమైన పేరు.

● ఈరోజు మీరు చూస్తే లోకల్ బాడీ ఫండ్స్ నేను చెప్పాను. గవర్నమెంట్‌కు వచ్చిన డబ్బులను రూ.1,453 కోట్లు ట్రాన్స్ ఫర్ చేయలేదు వాళ్లకి ఇవ్వలేదు. ఇంకొకపక్క.. పీడీ అకౌంట్స్ లో లోకల్ బాడీస్ డబ్బులు లాస్ట్ ఫైవ్ ఇయర్స్ ఉండేదాన్ని రూ.1,689 కోట్లు. ఈ రెండూ కూడా లోకల్ బాడీస్ నుంచి మొత్తం డైవర్ట్ చేసుకున్నారు రూ.3,142 కోట్లు.

● డిస్కమ్స్.. మొత్తం రూ.2,166 కోట్లు డైవర్ట్ చేశారు. ఇది కాకుండా ఎంప్లాయి సేవింగ్స్ డైవర్ట్ చేశారు రూ.5,243 కోట్లు.

● పెన్షన్ ,ప్రావిండెంట్ ఫండ్, ఏపీజెన్‌కో, ఏపీ ట్రాన్స్ కో, డిస్కమ్స్ ఇవన్నీ రూ.3,143 కోట్లు.

● ఏపీఎస్‌బీసీఎల్ లో బాండ్స్ లో ఇన్వెస్ట్ చేశారు దీనివల్ల ప్రతి ఒక సంవత్సరానికి రూ.25.40 కోట్లు నష్టం వస్తుంది. పదేళ్లు డైవర్ట్ చేశారు, పదేళ్లు బాండ్స్ ఇచ్చారు. 10%ఇ%25 వేసుకుంటే ఆ ఎంప్లాయిస్ నష్టం రూ.250 కోట్లు. వాళ్లు ఎక్కడైతే ఇన్వెస్ట్ చేశారో అక్కడే ఉంటే అదనంగా రూ.250 కోట్లు వారికి లాభం వచ్చేది. అలాంటిది తక్కువ ఇంట్రెస్ట్ తో రూ.250 కోట్లు నష్టం చేసే పరిస్థితికి వచ్చారు.

**అభయ హస్తం:**

● రూపాయి రూపాయి సేవ్ చేసుకున్నారు డ్వాక్రా మహిళలు. ఆ డబ్బులు రూ.2,100 కోట్లు ఉంది. దాంట్లోంచి రూ.500 నెలకు వారికి పెన్షన్ వస్తుంది. అది కూడా తీసుకుని కొట్టేశాడు. అది కూడా డైవర్ట్ చేసి ఖర్చు పెట్టేశారు.

● ఖర్చులు ఆదాయం కంటే కూడా పెరిగాయి. అందుకనే 2019-20లో 27 శాతం లోటు ఉంది ఖర్చులకి ఆదాయానికి. 2020-21లో 43 శాతం, 2021-22లో 31 శాతం, 2022-23లో 37 శాతం, 2023-24లో 30 శాతం.. డిఫరెన్స్ ఉంది తగ్గలేదు అక్కడికి వచ్చేసరికి ఖర్చు పెట్టారంటే ఇంక ఖర్చు పెట్టలేక వదిలేశారు ఇంక అప్పులు దొరక్క.

### Debt burden- ఈరోజు అప్పు...

● మన స్టేట్ కు ఎంతయిందో ఒకసారి మనం చూస్తే.. ఇది ఈరోజు అప్పు. 31.03.2019 కి రూ.3,75,295 కోట్లు.. 12.06-2024 కి రూ.9,74,556 కోట్లు ఇప్పటికి వచ్చిన లెక్కల ప్రకారం. ఈ లెక్కలు ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది. కార్పొరేషన్లన్నీ కలిపి అందుకే అక్కడ చూపించాం.

● గవర్నమెంట్ debt రూ.4,38,278 కోట్లు, పబ్లిక్ అకౌంట్ లియబిలిటీస్ రూ.80,914 కోట్లు, కార్పొరేషన్ అప్పు రూ.2,48,677 కోట్లు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ రూ.36,000 కోట్లు, పవర్ సెక్టార్ రూ.34,267 కోట్లు, అవుట్ స్టాండింగ్ డ్యూస్ టు వెండార్స్ అన్ని స్కీమ్స్ చూస్తే రూ.1,13,244 కోట్లు కాంట్రాక్టులు కూడా, అవుట్ స్టాండింగ్ డ్యూస్ టు ఎంప్లాయీస్ రూ.21,980 కోట్లు, నాన్ కాంట్రిబ్యూషన్ టు సింకింగ్ ఫండ్ రూ.1,196 కోట్లు. మొత్తం కనుక మనం చూస్తే ఒక లక్షా 13 వేల కోట్లు, 22 వేల కోట్లు.. ఈ రెండు అప్పులకు యాస్ ఆన్ టుడే బిల్స్ రెడీగా ఉన్నాయి. వాళ్లను ఏం చేయాలో అర్థం కాదు, మరలా డెవలప్‌మెంట్ చేయాలి ఆ పరిస్థితుల్లో మనం ఉన్నాం ఈరోజు.

● ప్రతి డిపార్ట్ మెంట్.. రూ.1,35,224 కోట్లకు బ్రేకప్ ఇచ్చాం. ఫైనాన్స్ లో బిల్స్ రూ.19,549 కోట్లు పెండింగ్ ఉన్నాయి.

● సాగునీటి ప్రాజెక్టులకు రూ.19,324 కోట్లు పెండింగ్ ఉన్నాయి. పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ రూ.14,613 కోట్లు, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ రూ.11,859 కోట్లు, హౌసింగ్ రూ.7,802 కోట్లు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ రూ.7,729 కోట్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ రూ.7,610 కోట్లు, హెల్త్, మెడికల్ , ఫ్యామిలీ వెల్ఫేర్ రూ.6,486 కోట్లు, ఫుడ్ , సివిల్ సప్లైస్ రూ.5,677 కోట్లు, సోషల్ వెల్ఫేర్ రూ.5,443 కోట్లు, సెకండరీ ఎడ్యుకేషన్ రూ.5,435 కోట్లు, ఎనర్జీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.5,191 కోట్లు, బ్యాక్ వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రూ.2,965 కోట్లు, ట్రాన్స్ పోర్ట్, రోడ్స్ ,బిల్డింగ్స్ రూ.2,574 కోట్లు, అగ్రికల్చర్, మార్కెటింగ్ , కార్పొరేషన్ రూ.2,384 కోట్లు, రెవెన్యూ రూ.1,263 కోట్లు, ఇతరమైనవి రూ.9,318 కోట్లు.. రూ.1,35,224 కోట్లు అప్పులు ఉన్నాయి. అంటే మామూలు అప్పులు కాదు, ఇప్పుడు పే చేయాల్సిన అప్పులు కరెంట్ అప్పులు ఇవి. కడవన్నీ స్ట్రక్చర్డ్ అప్పులు, ఇవి మనం ఇప్పుడు అప్పులు ఉండేటివి. ఇవి పే చేస్తే తప్ప.. అవి కూడా తెలిసిన అప్పులు మన నోటీస్‌కు వచ్చిన అప్పులు. ఇంకా అప్పులవాళ్లు వచ్చి చెప్తే లెక్కేసుకోవాలి మన ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ఇప్పుడు ఆ పనే చేస్తున్నారు.

● ఇది కాకుండా కోర్టులో దగ్గరదగ్గర ఒకసారి మీరు చూస్తే.. కంటెప్ట్ కేసులు ప్రతిరోజు 5,615 కేసులు వేశారు రూ.1,761 కోట్లకు. రిట్ పిటిషన్స్ విత్ డైరెక్షన్స్ ఇచ్చింది 3,269 కేసులకు ఇచ్చారు రూ.1,781 కోట్లకు. రిట్ పిటిషన్స్ ఇంకా అడ్మిట్ కావాలి 16,104. మొత్తం 24,988 రిట్స్ ఫైల్ చేశారు రూ.3,542 కోట్ల కోసం. లీగల్ ఉంటే అదొక లాయర్లు పెట్టుకోవడం ఒక యాంగిల్, లాయర్ల కంటే ఐఏఎస్ ఆఫీసర్ని, సీఎస్‌ని లేకపోతే సీనియర్ ఆఫీసర్ ను పిలిపించి కోర్టు హాల్లో నిలబెట్టి నువ్వు మేము ఇచ్చిన ఆర్డర్ ఇంప్లిమెంట్ చేయలేదు కాబట్టి జైలుకు పంపించిన సందర్భాలు ఉన్నాయి. పనిష్‌మెంట్, జైలుకు కూడా పంపించిన సందర్భాలు ఉన్నాయి. ఒక దుర్మార్గుడి పాలనలో అధికార యంత్రాంగం ఏవిధంగా నిర్వీర్యమైపోతుంది, అధికారులు కూడా మానసిక క్షోభ ఏవిధంగా అనుభవిస్తారో చేయని తప్పుకి.

● వీళ్లు చెప్పారు నువ్వు అపోజ్ చేయమని, నువ్వు డబ్బులు ఇవ్వొద్దని, ఇవ్వలేవని.. వీళ్లు ఇవ్వలేకపోయారు. వాళ్లు డైరెక్షన్ ఇచ్చారు. ఆ డైరెక్షన్ కూడా ఫుల్ ఫిల్ చేయలేకపోయారు. అప్పుడు ఏం చేశారు కోర్టు.. ఎవరైతే కన్సార్డ్ ఆఫీసర్ ఉన్నాడో ఆ ఆఫీసర్ని కంటెప్ట్ కింద జైలుకు పంపిస్తున్నారు, పనిష్‌మెంట్ ఇస్తున్నారు. అంటే ఎక్కడికి పోతున్నాం అదీ అడ్మినిస్ట్రేషన్ చేసినటువంటి దుర్మార్గమైన పాలన. ఒకట్రెండు తప్పులుంటే కరెక్ట్ చేసుకుంటాం. ఇన్ని తప్పులు ఎట్లా కరెక్ట్ చేస్తారు ?

● ఎప్పుడు కూడా కేపిటల్ ఎక్స్‌పెండిచర్ చాలా ముఖ్యం. ఆదాయం రావాలంటే రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ కంపల్సరీగా ఉంటుంది. జీతాలివ్వడం లేకపోతే వెల్ఫేర్ ఇవ్వడం ఇవి ఇవ్వాలి బ్యాలెన్స్ అనేది ఇంపార్టెంట్. ఈ కేపిటల్ ఎక్స్‌పెండిచర్ మీరు చూస్తే దగ్గరదగ్గర ఐదేళ్లల్లో 2014-19 కంటే 60 పర్సెంట్ తగ్గిపోయింది. 40 శాతమే ఖర్చు పెట్టే పరిస్థితికి వచ్చారు. 40 శాతం ఖర్చు పెట్టారు కాబట్టి ఆదాయం తగ్గిపోయింది. ఒక్కోసారి గ్రోత్.. ఒక్క పర్సెంట్ గ్రోత్ వస్తే రూ.15 వేల కోట్ల ఆదాయం అదనంగా వస్తుంది. 5 శాతం పెంచుకోగలిగితే రూ.75 వేల కోట్లు వస్తుంది. నిన్న కేంద్రం రూ.15 వేల కోట్లు అప్పుకానీ ఏదైనా కానీ మన అమరావతికి ఇస్తే మనం సంబరపడిపోయాం. మనం సంపాదించుకోలేక ఇదొక ఎగ్జాంపుల్ ఇది. అందుకే ఈరోజు మీరు చూస్తే.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు కూడా విడిపోయినప్పుడు కొన్ని డిస్ అడ్వాంటేజెస్ ఉన్నా 2018-19కి బ్యాలెన్స్ చేయడానికి ముందుకుపోయాం. ఈరోజు అందుకోలేనటువంటి డిస్టెన్స్ కు వెళ్లిపోయాం.

● ఐదేళ్లలో జరిగిన డ్యామేజ్, అక్కడ జరిగే అభివృద్ధి వల్ల మొత్తం దెబ్బతిన్నాం. ఈరోజు మీరిక్కడ చూస్తే ఒక్క వాటర్ రిసోర్స్ లో 2014-19లో రూ.47,838 కోట్లు పెడితే వీళ్లు రూ.20వేల కోట్లు కూడా పెట్టలేదు. ట్రాన్స్ పోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ 2014-19లో రూ.8,868 కోట్లు పెడితే వీళ్లు పెట్టింది రూ.1,357 కోట్లు. అందుకే ఏ రోడ్ చూసినా గుంతలు. రోడ్ మీద ఎక్కడా మట్టి అనేది వేయలేదు ఈ ఐదేళ్లలో. అందువల్లనే మొత్తం నాశనమైపోయాయి వ్యవస్థ అంతా. సోషల్ వెల్ఫేర్ లో 2014-19లో రూ.1,045 కోట్లు పెడితే వాళ్లు రూ.405 కోట్లే పెట్టారు. విమెన్, చిల్డ్రన్, డిఫరెంట్లీ ఏబ్ల్డ్ అండ్ సీనియర్ సిటిజన్స్ కోసం రూ.357 కోట్లు పెడితే వాళ్లు రూ.186 కోట్లు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ కి 2014-19లో రూ.289 కోట్లు పెడితే వాళ్లు ఒక్క పైసా పెట్టలేదు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ కు 2014-19లో రూ.1.142 కోట్లు పెడితే 2019-24లో 965 కోట్లు పెట్టారు. ట్రైబల్ వెల్ఫేర్ 2014-19లో రూ.609 కోట్లు అయితే 2019-24లో రూ.229 కోట్లు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కు 2014-19లో రూ.732 కోట్లు పెడితే వాళ్లు పెట్టింది రూ.372 కోట్లు. అంటే కేపిటల్ ఇన్‌ఫ్రా ఇది వచ్చినప్పుడు ఆ ఎక్స్ లో క్లాసిఫికేషన్స్ ప్రకారం పెట్టాం. ఇంకా కొన్ని మిస్ అయ్యుంటాయ్ అవి కూడా కరెక్ట్ చేసుకోవాలి. ఓవరాల్‌గా మేజర్ హెడ్స్ ఇక్కడ చూపించడం జరిగింది.

● వాటర్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్‌లో సాగునీటి ప్రాజెక్టుల్లో 2014-19కి 2019-24కి 57 పర్సెంట్ తగ్గిపోయింది. అంటే రూ.47,838 కోట్లు నుంచి రూ.20,752 కోట్లకు పడిపోయింది.

● ఒక్క ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ లో 2014-19 కి 2019-24కి 85 శాతం తగ్గిపోయింది. అంటే రూ.8,868 కోట్లు నుంచి రూ.1,357 కోట్లకు పడిపోయింది. అందుకే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎప్పుడు దెబ్బతింటుందో ఆటోమేటిక్‌గా అభివృద్ధికి కూడా సెడ్ బ్యాక్ వస్తుంది అదే ఈ రాష్ట్రంలో జరిగింది.

● 2014-19లో 59.15 శాతం మనం ఖర్చు పెట్టాం. ఎప్పుడైనాసరే రూ.1,35,106 కోట్లు అప్పు తెస్తే రూ.79,913 కోట్లు మనం ఓన్లీ కేపిటల్ ఎక్స్‌పెండిచర్ పెట్టాం. వీళ్లు అప్పు చేసుకొచ్చింది రూ.3,06,606 కోట్లు రికార్డులో చూపించారు కేపిటల్‌కు పెట్టింది రూ.69,117 కోట్లు అంటే 22.54 శాతంకు తగ్గిపోయింది. ఆ వ్యత్యాసం మీరు చూసినప్పుడు రూ.100 మనం బారోడ్ చేస్తే రూ.59.15 ఖర్చు పెట్టాం. వాళ్లు రూ.100 బారోడ్ చేస్తే రూ.22.54 మాత్రమే ఖర్చు పెట్టే పరిస్థితికి వచ్చారు. దీనివల్ల ఆ వ్యత్యాసంతో ఇదొక విషియస్ సర్కిల్‌గా తయారయ్యే పరిస్థితికి వచ్చింది.

● ఏవిధంగా ఒక debt trap, ఒక విషియస్ సర్కిల్ ఫైనాన్స్ లో మనం మొత్తం క్రైసిస్‌లో పడ్డామో ఇదొక ఉదాహరణ. హై డెబ్ట్ సర్వీసింగ్.. 9 లక్షల 74 వేలకు రాను రాను వడ్డీ కూడా పెంచారు. ఎప్పుడూ కూడా బ్యాంకులన్నీ మీరు ఒకటి గుర్తుపెట్టుకోవాలి. క్రెడిబులిటీ ఉంటే రేటింగ్ బాగుంటే వడ్డీ తక్కువ ఉంటుంది. ఎవరైనా అప్పులు అడిగినప్పుడు అలాగే ఉంటారు. తిరిగి ఇస్తారన్న నమ్మకం ఉంటే వడ్డీ తక్కువతో ఇస్తారు ఎందుకంటే సేఫ్ కాబట్టి. నువ్వు తిరిగి పే చేయలేవని అనుమానం వస్తే వడ్డీ పెంచుకుంటూ పోతారు. అదే ఇక్కడ జరిగింది. ఒక్కోచోటన 2 శాతం, 3 శాతం, 4 శాతం హైఇంట్రెస్ట్ రేట్స్ వచ్చాయి. ఆ విధంగా మనకు అప్పులు కట్టడం, వడ్డీ కట్టడం చాలా సమస్యగా తయారవుతుంది. ఇంకొకపక్కన డిక్రీజ్ ఇన్ కేపిటల్ ఎక్స్‌పెండిచర్ తగ్గింది, బాగా ఖర్చులు తగ్గాయ్. దీనివల్ల ప్రొడక్టివ్ ఇన్వెస్ట్‌మెంట్స్ పెట్టలేకపోయారు. దీంతో ఆదాయం తగ్గిపోయింది. మళ్లీ హయ్యర్ ట్యాక్స్ కు వెళ్లారు, మోర్ బారోయింగ్స్ కు వెళ్లారు. దీనివల్ల మళ్లీ ఈ సైకిల్ ఇంకా పెరిగింది కానీ, క్రైసిస్ పెరిగింది కానీ సమస్య పరిష్కారం కాలేదు. దీనివల్ల మళ్లీ ఫండ్స్ డైవర్ట్ చేశారు, ఆస్తులు తాకట్టు పెట్టారు. కడాన.. సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ ఏమైతే ఉన్నాయో మనం 30 శాతం పెడితే గవర్నమెంట్ 70 శాతం ఇస్తుంది. మనం 40 శాతం పెడితే వాళ్లు 60 శాతం పెడతారు. మనం 40 పర్సెంట్ ఇవ్వలేక 30 పర్సెంట్ ఇవ్వలేక 10 పర్సెంట్ ఇవ్వలేక వచ్చిన డబ్బులు డైవర్ట్ చేసి ఆ డబ్బులు కూడా ఇవ్వకుండా బ్లాక్ లిస్టులో పెట్టారు అదొక హౌసింగ్ తీసుకోవచ్చు. ఎస్సీ కార్పొరేషన్ తీసుకోవచ్చు ఏదైనాసరే అన్నింట్లో ఇదే జరిగే పరిస్థితికి వచ్చింది.

**ఎకనామిక్ ఇండికేటర్:**

● 2014-19లో వాటర్ టారిఫ్ రూ.40 ఉంటే 2019-24లో అది రూ.120. ఇసుక అప్పుడు ఫ్రీ ఉంటే వాళ్లు టన్ను రూ.475. జీఎస్‌డీపీ రేషియో 2014-19లో 44 శాతంగా ఉంటే 2019-24లో 53 శాతం.

● గత ప్రభుత్వం తీసుకున్న విధానాల వల్ల ఎక్కువ అప్పుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి. మనకు వచ్చే రూ.72వేల కోట్ల ఆదాయం నుంచి అప్పులు కట్టాలి, వడ్డీలు కట్టాలి. ఆ పైన జీతాలు, పెన్షన్లు అన్నింటికీ ఖర్చు పెట్టాలి. ప్రతి నెలా గ్యాప్ రూ.19,107 కోట్లు.

● పోలవరం ప్రాజెక్ట్ ను నిర్లక్ష్యం చేయడం వల్ల ఇప్పటివరకు రూ.53 వేల కోట్లు నష్టం..

● అమరావతి విధ్వంసం వల్ల 7 లక్షల ఉద్యోగాలు పోయాయి, రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల కోట్ల ఆస్తి తరిగిపోయింది..

● టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకాయనకు ఆస్తుల విలువ రూ.100 కోట్లు పెరిగింది.. ఆయన రూ.1 కోటి అన్న క్యాంటీన్లకు ఇచ్చాడు.

● గత ఐదేళ్లలో రూ.32 వేల కోట్లు కరెంట్ ఛార్జీలు పెంచారు.. కడాన ఒక లక్షా 29 వేల కోట్లతో పవర్ సెక్టార్ అప్పుల ఊబిలో ఉండే పరిస్థితి..

● ప్రజా వేదికను కూల్చేశారు.. ఒక వ్యక్తి విలాసం, పైశాచికం కోసం రూ.500 కోట్లతో రిషికొండలో ప్యాలెస్ కట్టారు..

● 36 మందిని చంపేశారని చెప్పారు.. ఆ 36 మంది పేర్లు ఇవ్వమని చెప్పాం.. సిగ్గుంటే ఇవ్వాలి..

● ఒక చెత్త పేపర్ పెట్టుకున్నా, ఆ పేపర్‌లో నేను రాసుకుంటా, నేను నమ్మిస్తా అంటున్నారు..

● బాధ, ఆవేదన ఉంది.. మనం సూపర్ సిక్స్ చెప్పాం.. చూస్తుంటే భయమేస్తోంది.. ముందుక కదల్లేకపోతున్నాం..

● నాయకుడు ప్రజల్లో ఉండాలి, బాధ్యతగా ఉండాలి..మనం ట్రస్టీస్ మాత్రమే పెత్తందార్లు కాదు.

● గత ఐదేళ్లలో లేనివిధంగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేకంగా ఒక పేరా పెట్టి రాష్ట్ర పునర్నిర్మాణానికి ముందుకొస్తామని చెప్పింది.

● ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్లను రూ.4వేలకు పెంచాం, 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం, స్కిల్ సెన్సస్ పెట్టాం ప్రపంచంలోనే ఎక్కడా చేయనివిధంగా చేస్తున్నాం, ఇదొక గేమ్ ఛేంజర్ అవుతుంది.

● ఆగష్టు 15వ తేదీన అన్న క్యాంటీన్ల ప్రారంభం.. 100 సెంటర్లలో రూ.5 లకే అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లకు శ్రీకారం

●ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చాం.. మరింత సమర్థవంతంగా అమలు చేయాలి..

● సూపర్ సిక్స్ లో అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయి.. కేంద్రం నుంచి నిధులు రావాలి.. మనం కూడా కష్టపడాలి..

● మన దగ్గర డబ్బుల్లేవు కానీ, ఆలోచనలు, అనుభవాలు ఉన్నాయి.. హైదరాబాద్ నగరాన్ని పైసా ఖర్చు లేకుండా బ్రహ్మాండమైన నగరంగా చేశాం..

● మిత్రుడు పవన్ కళ్యాణ్ కు పట్టుదల ఉంది.. అదే మనల్ని ముందుకు నడిపిస్తుంది..

● ప్రధాని మోదీ వికసిత్ భారత్ - 2047 పెట్టుకున్నారు.. మనం కూడా 2047కి ఒక విజన్ కూడా తయారు చేశాం..

● క్రియేటివ్ అడ్మినిస్ట్రేషన్ జరగాలి.. సంపద సృష్టించే మార్గాలు కావాలి..

● దేశంలో 16 లేన్లతో రహదారులు వస్తున్నాయి.. ఇలాంటి వినూత్న ఆలోచనలు చేయాలి..

● అవుట్ ఆఫ్ బాక్స్ థింకింగ్ చేస్తే తప్ప ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లలేం..

● జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి.. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు తగ్గించే వ్యవస్థ ఉండాలి.

# బీఎస్పీ తమిళనాడు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యపై - చెన్నైలో చేపట్టిన ర్యాలీలో దర్శకుడు పా.రంజిత్ అన్న పూర్తి ప్రసంగం

భారతీయ సమాజంలో మనుషులకు కులం ద్వారానే గుర్తింపు ఉంటుంది. మన దేశంలో కాశ్మీర్ నుంచి, కన్యాకుమారి వరకు.. కోహిమా నుంచి కచ్ వరకు.. దళిత జాతి ప్రజలు విస్తరించి ఉన్నారు. అధికారిక లెక్కల ప్రకారం దళితుల జనాభా దేశ జనాభాలో సుమారు 22%. అంటే అందరికంటే మెజారిటీ ప్రజలు దళితులే. మరి "ఎన్నికల ప్రజాస్వామ్యం" ఉన్న దేశంలో మెజారిటీ ప్రజలదే అధికారం ఉండాలి. కానీ ఏం జరుగుతుంది? ఒకప్పుడు చదువుకుంటే నాలుకలు కోసిన బ్రాహ్మణులతో సమానంగా, రిజర్వేషన్ ఉపయోగించుకుని చదువుకున్న అత్యధిక విద్యావంతులు ఈ దళిత ప్రజలే.. అయినా ఎందుకు ఈ రాజకీయ వెనుకబాటు? "మైనారిటీ అంటే సంఖ్య కాదు.. ప్రజలకున్న హక్కులు, అధికారం స్థాయిని బట్టి సమాజంలో మైనారిటీ స్థాయి నిర్ణయించబడాలి" అన్న బాబాసాహేబ్ అంబేద్కర్ మాటలు మనం ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

అంబేద్కర్ తన కుటుంబాన్ని, భవిష్యత్తును, జీవితాన్ని త్యాగం చేసి దళిత జాతి ప్రజలకు రాజకీయ హక్కులు సాధించి పెట్టారు. ఓటు హక్కుతో పాటుగా, చట్ట సభల్లో దళిత, గిరిజన ప్రజల తరపున ప్రాతినిద్యం వహించేందుకు "రాజకీయ రిజర్వేషన్"లు కల్పించారు. ఆ చట్టసభల్లో రిజర్వేషన్ ద్వారా కల్పించిన ప్రాతినిధ్యంతో అధికారంలో భాగస్వాములై, తరాల వెనుకబాటుతనాన్ని పోగొట్టుకుని ఆత్మగౌరవంతో, తలెత్తుకుని బ్రతికే అవకాశం ఉన్నా.. ఎందుకు అది నెరవేరడం లేదని మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. రిజర్వేషన్ ద్వారా వచ్చిన విద్యావంతులు, ఉన్నత ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు సమాజంలో "సౌకర్యాలను" పొందే సుఖమైన జీవితాన్ని అనుభవిస్తున్నారే కానీ... ఆశించిన ఆత్మగౌరవాన్ని, సమానత్వాన్ని మాత్రం పొందడం లేదు.. ఎందుకని?

ఎందుకంటే.. మనమంతా ఒక్కటిగా లేము... ముఖ్యంగా "రాజకీయంగా" ఒక్కటిగా లేము. రాజకీయంగా ఒక "ఉమ్మడి లక్ష్యం" లేదు. గతం నుంచి నేర్చిన గుణపాఠాలు వ్యక్తిగతంగా ఉన్నంత బలంగా... "ఒక జాతి"గా మనకు లేదు. మంచి బట్టలు, మంచి చదువు, మంచి జీవితం ఉంటే చాలు.. ఓర్వలేని తనంతో... "మీరు మాతో పాటు సమానమా" అని చంపడానికి కూడా వెనుకాడని, అలా ఉన్నందుకు చంపేందుకు వీళ్లు "అర్హులే" అన్న విధంగా ఈ సమాజం ఉంది అంటే కారణం మనలోని అనైఖ్యతనే.

తెల్లవారుజామున రోడ్లు ఊడ్చే ఒక స్త్రీని మనకు సంభందం లేనిదని మనం అనుకుంటాం




కానీ... మనం ఎంత చదువుకున్నా, ఎంత పెద్ద ఉద్యోగం చేసినా, ఎంత డబ్బు సంపాదించినా... ఆ రోడ్డు ఊడిచే స్త్రీది, మనది "ఒకే కులం" అనే ఆలోచనతో ఈ సమాజం చూస్తుంది. కానీ ఆ కష్టజీవిని మాత్రం "మన" అని మనం అనుకోము. అలాంటి మన ఆలోచనలే మనల్ని ఒక్కటిగా ఉండనీయడం లేదు. ఆ రోడ్లు ఊడ్చే స్త్రీలాంటి ప్రజలు వేసిన ఓట్లతోనే అగ్రవర్ణ రాజకీయ పార్టీలు అధికారంలోకి వస్తున్నాయి. కానీ అలాంటి వాళ్ళ దగ్గరికి మనం వెళ్లి, మేము మీ వాళ్ళమే, మీ పిల్లలమే, మీ సోదరులమే అని చెప్పి... మాలాగా మీరు కూడా మారాలి అంటే.. మనమంతా ఒక్కటిగా ఉండి ఆ రాజకీయాన్ని మన చేతిలోకి తెచ్చుకోవాలన్న స్ఫూర్తి వాళ్లకి కలిగిస్తే... ఎందుకు మన రాజ్యం రాదు?

మొన్న జరిగిన ఎన్నికల ఫలితాలు మనం చూశాం. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. పదుల సంఖ్యలో మాత్రమే సీట్లు ఉన్న అగ్రవర్ణ రాజకీయ పార్టీల నేతలు చక్రం తిప్పారు. కానీ అదే లోకసభలో ఉన్న 84 ఎస్సీ సీట్లు, 47 ఎస్టీ సీట్లు.. ఆ వర్గాల ప్రజలకు ప్రాతినిద్యం వహించే పార్టీల చేతుల్లో ఉంటే... అలా రిజర్వేషన్ ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అదే వర్గాల ప్రజల కోసం పనిచేస్తే... అధికారంలో భాగస్వాములై.. మన ప్రజల జీవితాలను బాగు చేసుకోమా? ఆ అధికారంతో ఆత్మగౌరవాన్ని సాధించుకోమా? హత్యలు, అత్యాచారాలు, పరువుహత్యలు, ఆత్మహత్యలు, అవమానాలు, ఆకలి చావుల నుంచి మన ప్రజలను రక్షించుకోమా?

ఇటీవల చెన్నై నగరం నడిబొడ్డున %దీర్రా% రాష్ట్ర అధ్యక్షుడు "ఆర్మ్ స్ట్రాంగ్" అన్నను నరికి చంపితే... పేరుమోసిన రాజకీయ పార్టీలలో, పెద్ద పదువుల్లో ఉన్న రాజకీయ నాయకులు నోరు మెదపని పరిస్థితి. రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను కాపాడుతామని వాగ్దానం చేసి.. బహుజన ప్రజలు, ముఖ్యంగా "దళిత ప్రజల ఓట్ల"తో తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకున్న పార్టీ నాయకులు... ఒక్క మాట మాట్లాడలేదు. వాళ్లేందుకు మాట్లాడుతారు? వాళ్లకి కేవలం మన ఓట్లు కావాలి అంతే.. అ పార్టీలలోని మన దళిత ప్రజాప్రతినిధుల పరిస్థితి అయితే బానిస బ్రతుకులకన్నా హీనం. అదిగో ఆ పరిస్థితిని "గుండె ధైర్యంతో" ప్రశ్నించాడు... దర్శకుడు పా. రంజిత్.

"అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ తో, దళిత ప్రజల ఓట్లతో ఎన్నికైన దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలు వారి జాతి ప్రజల తరపున మాట్లాడకపోతే వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలి" అనే దమ్మున్న ప్రకటన చేశాడు. ఆర్మ్ స్ట్రాంగ్ అన్న హత్య విషయంలో మాకు న్యాయం జరగకపోతే.. చెన్నై నగరంలో దళిత జాతి ప్రజలు 40% మందిమి ఉన్నాం "గుర్తుపెట్టుకోండి" అని పాలకవర్గాలకు గట్టి హెచ్చరిక పంపారు. ఇన్నాళ్లు దళిత వాడలను, దళిత ప్రజల్ని కేవలం "ఓటు బ్యాంకు"గా చూసే రాజకియ పార్టీలకు ఒళ్ళు జలదరించే హెచ్చరిక ఇది. ఒక్కసారి ఆలోచించండి.. మనం ఈ సమాజంలో "సురక్షితంగా లేము".. వాళ్లకి అణిగిమణిగి ఉన్నంతవరకు మనం మంచివాళ్ళం ఎపుడైతే మనం వాళ్ళతో సమానమని అంటామో అప్పుడు మనం రౌడీలం అవుతాం, అర్బన్ నక్సలైట్లం అవుతాం, దేశ ద్రోహులం అవుతాం.. సులభంగా "మన వ్యక్తిత్వాన్ని" హత్య చేస్తారు... ఇది మన పని ప్రదేశాల్లో జరిగే సాధారణ విషయం.. ఇది మనందరికీ తెలిసిందే...వాళ్ల అధికారాన్ని ప్రశ్నించాడు కాబట్టే ఆర్మ్‌స్ట్రాంగ్ అన్నని... కులం కత్తికి బలితీసుకున్నారు.

అందుకే మనం ఒక్కటిగా ఉండాలి... వేరే వాడిని అనే ముందు.. మన కోసం మాట్లాడాల్సిన మన ప్రజా ప్రతినిధులు, అగ్రవర్ణ రాజకీయ పార్టీల్లో బానిసలుగా ఉన్న మన ప్రజా ప్రతినిధులకు బుద్ధి చెప్పాలి... మనం ఒక్కటిగా ఉండాలి. ఒక్కటిగా "రాజకీయ గొంతుని" వినిపించాలి. లేదంటే ఇపుడు కనిపించని బానిసలుగా ఉన్న మనం.. మన భావితరాలను, సూటు, బూటు వేసుకుని ఇంగ్లీష్ మాట్లాడే "బానిసలుగా" మారుస్తాం.

చివరగా ఒక్కమాట గుర్తు చేసుకుందాం... అంబేద్కర్ రాసిన "రాజ్యాంగంలో.. హక్కులే కాదు, అధికారమూ ఉంది".. కానీ ఆ అధికారాన్ని వాళ్ళు అనుభవిస్తూ.. మనల్ని మాత్రం ఆ హక్కుల కోసం రోడ్లపై కూర్చోబెడుతున్నారు. కానీ మనం రాజకీయ ఐక్యతతో, ఓటు హక్కుతో ఆ అధికారాన్ని సాధించుకుందాం.

– జై భీమ్

RAJADHANIVARTALU.COM

## వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్

మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో గురువారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కమీషనర్

వర్షాలు పడుతున్నందున అంటు వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

వ్యాధుల బారినపడి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని ప్రజల్లో అవగాహన కల్పించాలి

స్థానిక ప్రచార సాధనాలద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి

రేడియో జింగిల్స్ , ఎఫ్ ఎం , లోకల్ ఛానళ్ల ద్వారా ప్రబలుతున్న వ్యాధులపై ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలి

రాష్ట్ర స్థాయిలో అవగాహన కల్పించేందుకు ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ ను సంప్రదించాలి

మలేరియా , డెంగ్యూ, చికున్ గున్యా ప్రబలేందుకు అవకాశమున్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి

ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు , అవగాహన కల్పించేందుకు వ్యక్తిగత మొబైల్ నంబర్లకు మెసేలు పంపించేలా చర్యలు తీసుకోవాలి

వ్యాధుల నియంత్రణ విషయంలో లక్ష్యాలకు మించి పనిచేయాలి

డయేరియా విషయంలో 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలి

డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం ఏడీ డాక్టర్ సుబ్రమణ్యేశ్వరి, జేడీ డాక్టర్ మల్లేశ్వరి , ఎన్వీబిడిసి ప్రోగ్రాం డీడీ రామనాధరావు , స్టేట్ కన్సల్టెంట్లు సమీక్షలో పాల్గొన్నారు.

BUY / SELL CAPITAL
AMARAVATI CRDA
LPS PLOTS
9440662699

# వైయస్‌ఆర్ సీపీ ధర్నాకు ఐయూఎంఎల్ మద్దతు

**ధర్నాలో పాల్గొన్న ఐయూఎంఎల్ ప్రతినిధులు అబ్దుల్ వాహబ్, హ్యారిస్**

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ చేస్తున్న పోరాటానికి



ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) అండగా నిలుస్తుందని, ధర్నాకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఐయూఎంఎల్ ప్రతినిధులు అబ్దుల్ వాహబ్, హ్యారిస్ అన్నారు. ఢిల్లీలో వైయస్ఆర్ సీపీ నిరసన కార్యక్రమంలో పాల్గొని, ఫొటో గ్యాలరీని సందర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్ వాహబ్, హ్యారిస్ ఏం మాట్లాడారంటే..

ఉగ్రవాదం అనేది పలు రకాలు. ప్రభుత్వం స్వయంగా చేసేది. అదే ప్రభుత్వ ఉగ్రవాదం. మరొకటి విప్లవ, సంఘవిద్రోహు ఉగ్రవాదుల ఉగ్రవాదం. మా ఐయూఎంఎల్ ఏ ఉగ్రవాదానికి అయినా వ్యతిరేకి. ప్రజాస్వామ్య వ్యవస్థలో మాట్లాడే హక్కు ఎవరికైనా ఉంటుంది. వైయస్ జగన్ సీఎం అయ్యారు. ఆయనను తొలిసారిగా 2004లో చూసినప్పుడు, ఆయన భవిష్యత్తులో ముఖ్యమంత్రి అవుతారని అస్సలు ఊహించలేదు. అదే వైయస్ఆర్ కుమారుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఈరోజు ఆయన ప్రతిపక్షంలో ఉండొచ్చు. కానీ ఎవరికి తెలుసు. రేపు ఆయన ఏకంగా ప్రధాని కావొచ్చు. ప్రభుత్వ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వైయస్ జగన్ పోరాడుతున్నారు. వైయస్ జగన్‌కి మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం. వైయస్ జగన్‌గారికి, ఆయన పార్టీకి మా పూర్తి మద్దతు ఉంటుంది. ఈ పోరాటంలో మేము వారికి అండగా ఉంటాం అని ఈ సందర్భంగా అబ్దుల్ వాహబ్, హ్యారిస్ ప్రకటించారు.

# కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలి, దాడులపై విచారణ చేపట్టాలి

**ఏపీని టీడీపీ మరో మణిపూర్‌లా మారుస్తుంది**

**కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలి,దాడులపై విచారణ చేపట్టాలి**

**వైయస్ఆర్ సీపీకి మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం**

**పార్లమెంట్‌లోనూ వైయస్ఆర్ సీపీతో కలిసి పనిచేస్తాం**

**శివసేన ఎంపీ, ఆ పార్టీ లోక్‌సభ పక్షనేత అరవింద్ సావంత్**

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతున్నా.. కేంద్రం ఇలాగే కళ్లు మూసుకుని కూర్చుంటే, ఏపీ మరో మణిపూర్ అవుతుందని, ఇది ఏ మాత్రం సరికాదని, వెంటనే జోక్యం చేసుకోవాలని శివసేన ఎంపీ, ఆ పార్టీ లోక్‌సభ పక్ష నేత అరవింద్ సావంత్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో వైయస్ఆర్ సీపీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి హాజరై సంఘీభావం తెలిపారు. ఏపీలో టీడీపీ గూండాలు చేసిన దాష్టీకాలపై ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సందర్శించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు అరవింద్ సావంత్ ప్రకటించారు.

ఈ సందర్భంగా అరవింద్ సావంత్ ఏమన్నారంటే..

నేను శివసేన లోక్‌సభ పక్ష నేతను. మా ఆత్మకు క్షోభ కలిగించే ఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నాయి. మేము గతంలో చంద్రబాబుతో కలిసి, కూటమిలో ఉన్నాము. ఎన్డీఏలో కూడా కొనసాగాం. శివసేన పార్టీలో చీలిక వచ్చినప్పుడు, చాలా మంది పార్టీని వీడారు. కానీ ఉద్ధవ్ ఠాక్రే గట్టిగా నిలబడ్డారు. సరిగ్గా అలాగే వైయస్ జగన్ కూడా రాజకీయాల్లో అలా నిలబడ్డారు. అందుకే మేము మా పార్టీలో వైయస్ జగన్ గురించి మాట్లాడుకుంటాము. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, అన్నీ తట్టుకుని వైయస్ జగన్ నిలబడ్డారు. ప్రజల మద్దతుతో సీఎం అయ్యారు.

నేను ఈరోజు ధర్నాలో కొన్ని చిత్రాలు, వీడియోలు చూశాను. రాజకీయాల్లో గెలుపు, ఓటములు ఉంటాయి. కానీ, ఈ తరహాలో ప్రతీకార దాడులు, కక్ష సాధింపు సరికాదు. ఈరోజు అధికారంలో ఉండొచ్చు. రేపు దాన్ని కోల్పోవచ్చు. కానీ, ఈ విధంగా గెలిచిన తరవాత, ఓడిన పార్టీపై దాడులు చేయడం, ఆ పార్టీ నాయకులను ఎంచుకుని మరీ చంపడం, వారిపై దాడులు చేయడం, వారి ఆస్తులు ధ్వంసం చేయడం.. ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఏపీలో సీఎం కొడుకు ఏకంగా రెడ్ బుక్ పట్టుకుని తిరుగుతున్నాడు. విపక్షంపై దాడులను ప్రోత్సహిస్తున్నాడు. రాజకీయాల్లో ఈ తరహా చర్యలు ఏ మాత్రం సరికాదు.

ఏపీలో జరుగుతోందే.. మహారాష్ట్రలో కూడా కొనసాగుతోంది. ఈడీ దాడులు. సీబీఐ కేసులు. వేధింపులు. నువ్వు ఈరోజు అధికారంలోకి రావొచ్చు. రాకపోవచ్చు. రాజకీయాల్లో గెలుపు, ఓటమిలు సహజం. దేన్ని అయినా స్వీకరించాలి. అంతేకానీ, ఈ తరహాలో విపక్షంపై దాడులు, వేధింపులు సరికాదు. అందుకే వైయస్ జగన్‌కి, ఆయన పార్టీకి అండగా నిలవడానికి, మద్దతు ఇవ్వడానికి ఇక్కడికి వచ్చాను. మా ముంబైలో తెలుగు ప్రజలు చాలా మంది ఉన్నారు. వారిలో ఎవరు తెలంగాణ, ఆంధ్ర వారెవరో కూడా తెలియదు. నేను కేంద్ర ప్రభుత్వానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నాను. ఏపీలో ఇంత జరుగుతున్నా, మీరు ఇలాగే కళ్లు మూసుకుని కూర్చుంటే, అది మరో మణిపూర్ అవుతుంది. ఇది ఏ మాత్రం సరికాదు. కాబట్టి, వెంటనే జోక్యం చేసుకోండి. ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూడండి. ఈ పోరాటంలో మేము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి అండగా నిలుస్తాము. పార్లమెంటులో కూడా వారితో కలిసి పని చేస్తాం అని ప్రకటించారు అరవింద్ సావంత్.

# ఏదైనా ఉంటే.. నాతోనే తేల్చుకోండి !

**జాతీయ మీడియాతో వైయస్ జగన్ కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ: ఏపీలో కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు నిరసనగా ఢిల్లీలో ధర్నా చేసిన వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి.. జాతీయ మీడియా ఛానెల్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలలో కీలక వ్యాఖ్యలు చేశారు. అమాయక జనాలపై




దాడులు ఆపాలని, ఏదైనా ఉంటే తనతో తేల్చుకోవాలని రాజకీయ ప్రత్యర్థులకు ఆయన పిలుపు ఇచ్చారు.

ఎన్డీటీవీ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. "కావాలంటే నన్ను టార్గెట్ చేయండి. అమాయక ప్రజలు, కార్యకర్తల్ని ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?. మీకు ఓట్లు వేయని ప్రజల్ని ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?. ఇదసలు మానవత్వం అనిపించుకోదు.

ఏదైనా ఉంటే.. తేల్చుకోవాలనుకుంటే.. నాతోనే తేల్చుకోండి. నన్ను చంపాలనుకుంటే చంపేయండి. నాపై ఉన్న కోపాన్ని అమాయకులపై ఎందుకు చూపిస్తారు?" అని వైయస్ జగన్ సూటిగా నిలదీశారు.

**మద్దతు తెలిపిన అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు**

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో క్షీణించిన శాంతిభద్రతలు, దాడులపై వైయస్ఆర్‌సీపీ ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేసింది. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం నిరసన కార్యక్రమం అనంతరం పార్టీ శ్రేణులు, మీడియాను ఉద్దేశించి మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడారు.నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి సోదరుడికి, స్నేహితుడికీ, ప్రతి అక్కచెల్లెమ్మకు మనస్ఫూర్తిగా ఒకవైపు కృతజ్ఞతలు. మరోవైపున ఇక్కడికి రాలేకపోయినా సంఘీభావం తెలిపిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అక్కచెల్లెమ్మలకు,అన్మదమ్ములకు, అవ్వాతాతలందరికీ మనసారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు ఇక్కడికి వచ్చి జరిగిన వాస్తవాలు తెలుసుకోవడంతో పాటు, జరిగిన వాస్తవాల మీద వాళ్ల అభిప్రాయాలు తెలియజేస్తూ మనకు సంఘీభావం తెలిపిన ప్రతి పార్టీకి, వాళ్ల నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రతి మీడియా హౌస్ నుంచి వచ్చిన ప్రతి జర్నలిస్టు... ఇక్కడికి వచ్చి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకున్నారు కాబట్టి.. వాళ్లు కూడా ఆంధ్రరాష్ట్రంలో జరుగుతున్న హేయమైన పనుల మీద గళం విప్పాలని విన్నవించుకుంటున్నాను.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్శిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్శిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

## BUY / SELL CAPITAL AMARAVATI CRDA LPS PLOTS - 9440662699


## డెంగ్యూ నివారణలో సమాజ భాగస్వామ్యం...

అమరావతి: వర్షాకాలం ప్రజలను పీడించే వ్యాధుల్లో ఒకటైన డెంగ్యూ నివారణలో సామాజిక భాగస్వామ్యం అత్యవసరమని ఆరోగ్యశాఖ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ బి. సుబ్రహ్మణ్యేశ్వరి అన్నారు. డెంగ్యూ నివారణ కోసం ప్రతి శుక్రవారం డ్రైడే గా నిర్వహిస్తున్నందున ఏడిస్ లార్వా నిర్మూలన కోసం ఒక వారానికి పైగా నీటి నిల్వ కంటైనర్లను క్లియరెన్స్ చేయాలని ఆమె కోరారు. డెంగ్యూ నివారణ మాసం(జూలై) చర్యల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ బి. సుబ్రహ్మణ్యేశ్వరితో పాటు గుంటూరు డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, జోనల్ మలేరియా అధికారిణి డాక్టర్ వినోద్ కుమార్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మంగళగిరి లక్ష్మీపతి, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయన్, ఎంటమాలజీ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ జి. వీర్రాజు మరియు ఇతర క్షేత్ర సిబ్బంది లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం సమీపంలోని చెరువులో 'గంబూసియా చేపల'ను వదిలారు.

## సీఎం కలిసి సీపీఎం నేతలు



**రాజధాని వార్తలు, అమరావతి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సీపీఎం నేతలు కలిశారు. సచివాలయంలో గురువారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు యం.ఏ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబురావు, కె ప్రభాకర్ రెడ్డి కలిసి ఎన్నికల్లో ఘన విజయం సాధించడంపై సీఎంకు అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన మేరకు మెగా డీఎస్సీ ప్రకటించి 16,347 పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు నిర్ణయం, పెన్షన్లు రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంపు, త్వరలో అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణనపై సంతకాలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుండి రాష్ట్రానికి విభజన చట్టం ప్రకారం రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధించాలని సీఎంను కోరారు. సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యం ఇవ్వాలని, పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరారు. టిడ్కో ఇళ్లు పూర్తి చేయడంతో పాటు మౌళిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందించాలన్నారు.


BUY / SELL CAPITAL AMARAVATI CRDA LPS PLOTS 9440662699

RAJADHANIVARTALU.COM





Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan